https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే సారథ్యంలో

చాటింపు

తెలంగాణ దిన పత్రిక



హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 25 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ శుక్రవారం,అక్టోబర్,23, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-

బీసీ కులగణనలో తప్పులుంటే

సరిచేస్తాం.. రేవంత్

- వివరాలు నమోదు కానివారు ప్రభుత్వానికి తెలియజేయాలని సూచన
- వచ్చే కేబినెట్‌లో కులగణన లెక్కలపై చర్చ- ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చే అంశాన్ని పరిశీలిస్తామని హామీ- ముదిరాజ్ నాయకులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తామని హామీ
- పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్య విగ్రహాల ఏర్పాటుకు హామీ



హైదరాబాద్,అక్టోబర్,22:బీసీ కులగణనలో తమ వివరాలు నమోదు కాలేదని భావించే వారు ముందుకొస్తే లెక్కలను సరిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అవసరమైతే బీసీ జనాభా లెక్కలను సవరించి, జాబితాలోకి రాని వారిని చేర్చుతామని స్పష్టం చేశారు. బీసీ వర్గాలకు సామాజిక న్యాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల్లో సీఎం పాల్గొని మాట్లాడారు. వందేళ్లలో ఎవరూ చేయని సాహసం తమ ప్రభుత్వం చేసిందని, ఏడాదిలోనే కులగణన పూర్తి చేసి తొలిసారిగా బీసీల జనాభా లెక్కలను తేల్చామని అన్నారు. ఏ కులం వారైనా తమ జనాభా తక్కువగా నమోదైందని భావిస్తే సంబంధిత వివరాలు అందించాలని సూచించారు. వచ్చే కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి లెక్కలను మరింత పక్కాగా చేస్తామని వెల్లడించారు. తనకు అవకాశం ఉంటే తన కుర్చీ చుట్టూ బలహీనవర్గాలను కూర్చోబెట్టుకోవాలన్నదే తన ఆలోచన అని రేవంత్ రెడ్డి అన్నారు. ముదిరాజ్‌లను ప్రస్తుతం బీసీ-డీ జాబితా నుంచి బీసీ-ఏలోకి మార్చాలన్న డిమాండ్‌పైనా సీఎం స్పందించారు.

ఈ అంశంపై ముదిరాజ్ నాయకులు న్యాయ నిపుణులను సంప్రదించి, ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. గంగపుత్రుల్లో ఉన్న అపోహలను కూడా తెలుసుకోవాలని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన పలువురికి పదవులు కల్పించామని, మిగిలిన నాయకులకు కూడా త్వరలో అవకాశాలు వస్తాయని హామీ ఇచ్చారు. తన పనితీరుపై మాట్లాడుతూ పరోక్షంగా గత సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. తనకు ఇంకా వయసు, ఓపిక ఉన్నాయని, తాను ఫామ్‌హౌస్‌లో పడుకునే రకాన్ని కాదని వ్యాఖ్యానించారు. పండుగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. పండుగ సాయన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న విగ్రహాలను ట్యాంక్‌బండ్ సమీపంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. బలహీనవర్గాలకు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

ప్రకృతితో ఘర్షణ వద్దు..

విపత్తులను తప్పించలేం

- ‘అలయ్ బలయ్’లో వెంకయ్యనాయుడు- హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన అలయ్ బలయ్ వేడుకలు
- ప్రకృతితో మమేకమై జీవించాలని సూచించిన వెంకయ్యనాయుడు- రాజకీయాలకు అతీతంగా హాజరైన వివిధ పార్టీల నేతలు- ‘నషా ముక్త్ భారత్ - వికసిత్ భారత్’ ఇతివృత్తంతో కార్యక్రమం



హైదరాబాద్,అక్టోబర్,22:ప్రకృతితో సామరస్యంగా జీవించడం అత్యంత ఆవశ్యకమని, ప్రకృతి వైపరీత్యాలను నివారించడం సాధ్యం కాదని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ‘అలయ్ బలయ్’ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన గుర్తుచేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప వేదిక ‘అలయ్ బలయ్’ అని ఆయన కొనియాడా రు. ప్రతి సంవత్సరం దసరా పండుగ అనంతరం హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సారథ్యంలో ఈ సాంస్కృతిక సమ్మేళనం జరుగుతోంది. ఈ వేడుకలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం సహా పలు రాజకీయ పార్టీల నేతలు పాల్గొని సమైక్యతను చాటారు. తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, లౌకిక దేశంలో ఏ మతాన్ని, పండుగను తక్కువ చేసి చూడకూడదని పేర్కొన్నారు. ‘వికసిత్ భారత్’ సాధనను దేశ ప్రజలందరూ తమ ఉమ్మడి జాతీయ లక్ష్యంగా మలుచుకోవాలని బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు. కులమతాలకు, రాజకీయాలకు, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఈ కార్యక్రమం నిలుస్తుందని అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి తెలిపారు.

పాక్‌లోనే దావూద్.. ఐరాస నివేదికపై భారత్ ఆగ్రహం



న్యూఢిల్లీ: ఐక్యరాజ్యసమితి (యూఎన్) ఉగ్రవాద నిరోధక నివేదికలో అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం నేతృత్వంలోని ‘డీ-కంపెనీ’ని ‘భారత్ కేంద్రంగా పనిచేస్తున్న ముఠా’గా పేర్కొనడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నివేదికను రూపొందించిన ఐరాస ప్రత్యేక నిపుణుడు బెన్ సాల్ నిష్పాక్షికంగా వ్యవహరించాలని, వాస్తవాలను వక్రీకరించేలా నివేదికలు తయారు చేయడం ఐక్యరాజ్యసమితి విశ్వసనీయతకే తీవ్ర నష్టం కలిగిస్తుందని భారత్ హెచ్చరించింది.ఐరాసలో భారత శాశ్వత మిషన్ మొదటి కార్యదర్శి రఘు పూరి జనరల్ అసెంబ్లీలో మాట్లాడుతూ, దావూద్ ఇబ్రహీం భారత్‌లో తీవ్రమైన నేరాలకు పాల్పడి తప్పించుకు తిరుగుతున్న వాంటెడ్ నేరస్థుడని స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి రికార్డుల ప్రకారమే దావూద్.. ఒసామా బిన్ లాడెన్ దొరికిన పాకిస్థాన్‌లోనే ఆశ్రయం పొందుతున్నాడని, 1993 నాటి బాంబు పేలుళ్ల నుంచి భారత్ అతనిని పట్టుకునేందుకు ప్రయత్నిస్తోందని ఆయన గుర్తుచేశారు.

ఢిల్లీలో మోదీతో పోలండ్ ప్రధాని భేటీ..

ఇండియా-పోలండ్ మధ్య కీలక ఒప్పందాలు



న్యూఢిల్లీ,అక్టోబర్,22:ఇండియా-పోలండ్ మధ్య వ్యాపార, వాణిజ్య ఒప్పందాలు ఖరారయ్యాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ మధ్య గురువారం న్యూఢిల్లీలో ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య అనేక ఒప్పందాలు కుదిరాయి. పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ఇండియాలో పర్యటిస్తున్నారు. దీనిలో భాగంగా న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌజ్ వేదికగా ఇరు నేతలు, ఉన్నతాధికారుల మధ్య ఉన్నతస్థాయి చర్చలు జరిగాయి. రెండు దేశాల మధ్య వ్యాపార, వాణిజ్యాన్ని 2030కల్లా రెట్టింపు చేయాలని నేతలు నిర్ణయించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడారు. పోలండ్, ఇండియా మధ్య కొనసాగుతున్న వ్యాపార, వాణిజ్య, ద్వైపాక్షిక, వ్యూహాత్మక భాగస్వామ్యంపై హర్షం వ్యక్తం చేశారు. పోలండ్ జీడీపీ 1 ట్రిలియన్ డాలర్లు దాటినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ అంశంపై పోలండ్ ప్రధానికి అభినందనలు తెలిపారు. ఇండియాలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా పోలండ్ కంపెనీలను ప్రధాని మోదీ ఆహ్వానించారు. పోలండ్‌లో ఇండియాకు చెందిన అనేక ఐటీ కంపెనీలు సేవలు అందిస్తున్నాయని గుర్తు చేశారు. రెండు దేశాల మధ్య ఐటీ, సైబర్ సెక్యూరిటీ అంశాల్లో మంచి సంబంధాలు కొనసాగుతున్నాయన్నారు. ఇండియా-పోలండ్ మధ్య స్టార్టప్ బ్రిడ్జి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ మాట్లాడారు. ఇండియా-పోలండ్ మధ్య సంబంధాలపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. రెండు దేశాలు ఒకదానికొకటి మద్దతుగా నిలుస్తూ, పరస్పరం ప్రయోజనం పొందాలన్నారు. ఇరు దేశాల్లో రాజకీయ సంక్షోభాలు తలెత్తినప్పుడు శాటిలైట్లు, డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. పోలండ్ జీడీపీ 1 ట్రిలియన్ డాలర్లు దాటినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ అంశంపై పోలండ్ ప్రధానికి అభినందనలు తెలిపారు. ఇండియాలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా పోలండ్ కంపెనీలను ప్రధాని మోదీ ఆహ్వానించారు. పోలండ్‌లో ఇండియాకు చెందిన అనేక ఐటీ కంపెనీలు సేవలు అందిస్తున్నాయని గుర్తు చేశారుఇండియా స్థాయిని పోలండ్ ఎప్పటికీ తగ్గించబోదని ఆయన హామీ ఇచ్చారు. అరుదైన ఖనిజాలు, వనరులు వంటి విషయాల్లో ప్రతి దేశం స్వతంత్రంగా వ్యవహరించాలనే విషయాన్ని తాజా పరిణామాలు నిరూపించాయ న్నారు. మరోవైపు.. రష్యా-ఉక్రెయిన్ అంశంపై ప్రధాని మోదీ స్పందిం చారు. ఈ యుద్ధాన్ని ఆపేందుకు అవసరమైన శాంతి ప్రక్రియలో ఇండియా కీలకంగా ఉంటుందన్నారు. శాంతి స్థాపనకు ఇండియా కట్టుబడి ఉంటుందన్నారు. అది రష్యా-ఉక్రెయిన్ యుద్ధమైనా సరే.. మిడిల్ ఈస్ట్ సంక్షోభం సరే.. శాంతిస్థాపన కోసం అవసరమ య్యే అర్ధవంతమైన చర్చలకు ఇండియా మద్దతు ఇస్తుందని మోదీ అన్నారు.

భారత్ ఆందోళనను అర్థం చేసుకున్నాము: రూబియో



ఉగ్రవాదం విషయంలో తాము భారత్ ఆందోళనను అర్థం చేసుకున్నామని అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో తెలిపారు. ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్న ఆయన జాతీయ మీడియాకు తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదంపై భారత్ వ్యక్తం చేస్తున్న ఆందోళన తమకూ ఉందని అన్నారు. భారత్‌ను కాదనుకుని పాక్‌కు దగ్గరయ్యే ప్రశ్నే లేదని చెప్పారు. పాక్ సహా అన్ని దేశాలతో సంబంధాలు నెరపాల్సిన అవసరం అమెరికాకు ఉందని మంత్రి రూబియో పేర్కొన్నారు. దౌత్యబంధాల్ని కొనసాగించడం ద్వారా పాక్ నిర్ణయాలను కొంత ప్రభావితం చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దాయాది దేశాల దౌత్యంతో ఘర్షణలు తీవ్రరూపం దాల్చకుండా అడ్డుకునే అవకాశం ఉందని చెప్పారు. భారత్-అమెరికా మధ్య దీర్ఘకాలిక బంధం ఉందని అన్నారు. పాక్‌తో దౌత్యబంధం ఇటీవల కాలంలో కొంత మెరుగైందని చెప్పారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తగ్గించేందుకు అమెరికా సిద్ధంగానే ఉందని అన్నారు.ఇరు దేశాల మధ్య యుద్ధం జరగడం అమెరికాకు ఇష్టం లేదని మంత్రి రూబియో చెప్పారు. రెండు దేశాలు అభివృద్ధి, వాణిజ్యంపై దృష్టి పెట్టాలని కోరారు. అమెరికా కూడా ఉగ్రవాదం బారిన పడిందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా టెర్రరిస్టుల ఆటకట్టించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మిగతాదేశాలన్నిటికంటే తీవ్రంగా ఉగ్రవాదంపై అమెరికా పోరాడుతోందని అన్నారు. టెర్రరిస్టు గ్రూపులపై తీసుకున్న చర్యల గురించి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఉగ్రవాద కట్టడి కోసం తమ నిబద్ధతను ఇప్పటికే పలుమార్లు చాటుకున్నామని చెప్పారు.

ప్రొటోకాల్ లేకుండా నేరుగా చంద్రబాబు నివాసానికి పవన్.. పరిషత్ పోరుపై కీలక మంతనాలు

- సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో హుటాహుటిన భేటీ- ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల వ్యూహంపై ఇరువురు నేతల చర్చ - కూటమిలో సీట్ల సర్దుబాటు, నామినేషన్లపై కీలక నిర్ణయాలు - వైసీపీ ఎత్తుగడలను తిప్పికొట్టేందుకు ఉమ్మడి కార్యాచరణ



హైదరాబాద్,అక్టోబర్,22:ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఊహించని, ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎలాంటి అధికారిక హంగు ఆర్భాటాలు లేకుండా అత్యంత సాధారణ వ్యక్తిలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసానికి చేరుకున్నారు. సైరన్ మోగించే కాన్వాయ్ గానీ, భద్రతా సిబ్బంది గానీ లేకుండా ఆయన నేరుగా సీఎం ఇంటికి వెళ్లడం అందరినీ ఆశ్చర్యపరిచింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన కొన్ని గంటల్లోనే ఈ భేటీ జరగడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు వేయలేకపోయిన వారికి మరో 48 గంటల సమయం ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి (ఎస్ఈసీ) సుప్రీంకోర్టు సూచించడమే ఈ ఆకస్మిక సమావేశానికి ప్రధాన కారణం. ఈ ఆదేశాల నేపథ్యంలో రాష్ట్రంలో 19 మున్సిపాలిటీలతో పాటు జరగబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియపై ఎలాంటి ప్రభావం పడుతుందనే అంశంపై చంద్రబాబు, పవన్ లోతుగా చర్చించారు. న్యాయస్థానం ఆదేశాలను అమలు చేస్తూనే, ఈ పరిణామాన్ని అవకాశంగా తీసుకుని వైసీపీ చేసే రాజకీయ ప్రచారాన్ని ఎలా తిప్పికొట్టాలనే దానిపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా మంతనాలు జరిపినట్లు తెలుస్తోంది. ఈ భేటీలో ముఖ్యంగా పరిషత్ ఎన్నికలే ప్రధాన అజెండాగా నిలిచాయి. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో టీడీపీ – జనసేన – బీజేపీ కూటమి అభ్యర్థుల మధ్య సీట్ల సర్దుబాటు, నామినేషన్ల ప్రక్రియలో అనుసరించాల్సిన వ్యూహాలపై వారు ఒక అవగాహనకు వచ్చారు. గతంలో మున్సిపల్ ఎన్నికల సమయంలో వైసీపీ సృష్టించిన నాటకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి అలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పక్కా ప్రణాళికతో నామినేషన్ల ఘట్టాన్ని పూర్తి చేయాలని నిర్ణయించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించి, గ్రామ స్థాయిలో కూటమి ఓటు బ్యాంకును పటిష్ఠం చేసుకుంటూ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ఉమ్మడి కార్యాచరణను ఖరారు చేశారు. డిప్యూటీ సీఎం హోదాలో ఉన్నప్పటికీ పవన్ కళ్యాణ్ కేవలం పార్టీ పనుల కోసమే ప్రొటోకాల్‌ను పక్కనపెట్టి వచ్చారని జనసేన వర్గాలు చెబుతున్నాయి.

ఫ్రాన్స్‌లో భారతీయులకు కేంద్రం హెచ్చరిక!



న్యూఢిల్లీ,అక్టోబర్,22:అల్లర్లు.. విధ్వంసాలు.. కర్ఫ్యూలతో ఫ్రాన్స్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఫ్రాన్స్‌లో మరోసారి నిరసనలు, సమ్మెలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో అక్కడ నివసిస్తున్న భారతీయులు, పర్యటనకు వెళ్లినవారు అప్రమత్తంగా ఉండాలని భారత రాయబార కార్యాలయం హెచ్చరించింది. ఆందోళనలు జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండాలని, స్థానిక అధికారుల ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని సూచించింది. ఫ్రాన్స్‌లో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు, పలు ప్రాంతాల్లో అమలవుతున్న స్థానిక కర్ఫ్యూల నేపథ్యంలో భారతీయులు జాగ్రత్తగా ఉండాలని పారిస్‌లోని భారత రాయబార కార్యాలయం తాజాగా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఉద్రిక్తతలు ఎక్కువగా ఉండే ప్రాంతాలు, నిరసనలు జరుగుతున్న ప్రదేశాలకు వెళ్లొద్దని స్పష్టం చేసింది. ఫ్రాన్స్‌లోని పరిస్థితులపై స్థానిక వార్తలు, ప్రభుత్వ అధికారిక ప్రకటనలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని భారతీయులకు సూచించింది. ఫ్రాన్స్ ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తాజా సమాచారం తెలుసుకోవాలని తెలిపింది. పారిస్ ప్రాంతంలో ప్రజా రవాణా సేవలకు సంబంధించిన మార్పులు, అంతరాయాల కోసం వెబ్‌సైట్‌ను తనిఖీ చేసుకోవాలని పేర్కొంది. అత్యవసర పరిస్థితుల్లో పారిస్‌లోని భారత రాయబార కార్యాలయం లేదా మార్సెయ్‌లోని భారత కాన్సులేట్‌ను సంప్రదించాలని సూచించింది. ఫ్రాన్స్‌లో పాఠశాలల్లో నిధుల కొరత, విద్యార్థుల రద్దీ వంటి సమస్యలపై సెప్టెంబర్ చివర్లో ప్రారంభమైన నిరసనలు క్రమంగా దేశవ్యాప్త ఆందోళనలుగా మారాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయం, ప్రభుత్వ ప్రజా సేవల్లో కోతలపై అసంతృప్తి కూడా ఉద్యమానికి తోడైంది. నిరసనల సందర్భంగా కొన్ని ప్రాంతాల్లో దోపిడీలు, నిప్పంటించే ఘటనలు, పోలీసులకు ఆందోళనకారులకు మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. అక్టోబర్ 17న జరిగిన నిరసనల సందర్భంగా హింస చెలరేగడంతో పారిస్‌తో పాటు లిల్లే, లియోన్, నీస్ వంటి నగరాల్లోని కొన్ని ప్రాంతాల్లో కర్ఫ్యూలు విధించారు. మార్సెయ్‌లోనూ సమావేశాలు, ప్రదర్శనలపై ఆంక్షలు అమలు చేశారు. వారాంతంలో జరిగిన అల్లర్లకు సంబంధించి 2,400 మందికి పైగా అరెస్టయ్యారని, దాదాపు వెయ్యి మంది పోలీసు అధికారులు గాయపడ్డారని మీడియా కథనాలు వెల్లడించాయి.

ఎస్‌జీఎఫ్‌ఐ నేషనల్ గేమ్స్ 2026కు బయలుదేరిన తెలంగాణ గట్కా జట్టు

ఢిల్లీలో జాతీయ పోరుకు సర్వం సిద్ధం

హైదరాబాద్, అక్టోబర్ 22, డీకే చాటింపు:– సాంప్రదాయ యుద్ధ విద్య అయిన 'గట్కా' ప్రతిభను జాతీయ స్థాయిలో చాటేందుకు తెలంగాణ జట్టు సిద్ధమైంది. ఎస్.జీ.ఎఫ్.ఐ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ గేమ్స్ 2026లో భాగంగా పోటీ పడేందుకు మన రాష్ట్ర క్రీడాకారులు గురువారం ఢిల్లీకి చేరుకున్నారు. ఈ మహాసమరంలో పాల్గొనేందుకు తెలంగాణ నుంచి 16 మంది సభ్యుల యువ క్రీడాకారుల బృందం, ఎ —ారికి మార్గదర్శనం చేసేందుకు 5 గురు కోచ్‌లు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఘనంగా ఆశీర్వదించిన సంఘం నేతలు క్రీడాకారులకు తెలంగాణ గట్కా అసోసియేషన్ఆధ్వర్యంలో ఘనంగా అభినందనలు తెలిపి, ఆశీస్సులు అందజేశారు. గట్కా అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (గూ) జనరల్ సెక్రటరీ రాజేష్ చారి, రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు శ్రీ క్రీడాకారులను ఉ ద్దేశించి మాట్లాడారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం కేవలం ప్రారంభం మాత్రమేనని, అక్కడ అద్భుతమైన ప్రతిభ కనబరిచి తెలంగాణ కీర్తిని ఇనుమడింపజేయాలని వారు పిలుపునిచ్చారు. అలాగే, జిల్లా కోచ్‌లు నరేష్, ప్రేమ్ కుమార్, మహేష్‌లు క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించి దీవించారు. మన పిల్లలు అద్భుత ప్రతిభ కనపరిచి, పతకాలతో తిరిగి వస్తారన్న పూర్తి నమ్మకం ఉందని వారు తెలిపారు.



పతకాలే లక్ష్యంగా...
ఢిల్లీ వేదికగా జరగనున్న ఈ జాతీయ పోటీల్లో సత్తా చాటేందుకు తెలంగాణ గట్కా క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఎంపికైన ఈ జట్టుపై క్రీడాభిమానులు, పెద్దలు ప్రశంసల జల్లు కురిపిస్తూ క్రీడాకారులకు ఘన విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు

చరిత్ర గర్వించదగ్గ వీరుడు పండుగ సాయన్న

పాలకుర్తిలో ఘనంగా జయంతి వేడుకలు- విగ్రహ ప్రతిష్ఠకు శంకుస్థాపన..

సాయన్న వీరత్వం, సేవలను స్మరించుకున్న నాయకులు

జనగామ/పాలకుర్తి అక్టోబర్ 22 డీకే చాటింపు జిల్లా ప్రతినిధి చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న వీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలను జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించా రు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకుని పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్ఠ కమిటీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమంతోపాటు విగ్రహ ప్రతిష్ఠకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. మామిండ్ల సోమయ్య (ఎంఎస్) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజికవర్గ ప్రతినిధులు పాల్గొని పండుగ సాయన్న సేవలను, వీరత్వాన్ని స్మరించుకున్నారు.

భావితరాలకు స్ఫూర్తిదాయకం పండుగ సాయన్న జీవితం

ఈ సందర్భంగా మామిండ్ల సోమయ్య మాట్లాడుతూ,పండుగ సాయన్న కేవలం ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి మాత్రమే కాదని, ఆయన జీవితం,పోరాట స్ఫూర్తి సమాజమంతటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చరిత్రలో పండుగ సాయన్నకు విశిష్టమైన స్థానం ఉందని, ఆయన వీరత్వాన్ని,సేవలను నేటి తరంతోపాటు భావితరాలకు పరిచయం చేయా ల్సిన అవసరం ఉందని అన్నారు. చరిత్రలో అనేకమంది వీరులు, ప్రజల కోసం పోరాడిన వ్యక్తులు కాలక్రమంలో తగిన గుర్తింపునకు నోచుకోలేదని, అలాంటి మహనీయుల జీవితాల ను వెలుగులోకి తీసుకు రావడం సమాజ బాధ్యతని తెలిపారు. పండుగ సాయన్న చరిత్రను విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా ఆయన పోరాట స్ఫూర్తిని ప్రజలకు చేరువ చేయవచ్చన్నారు.

విగ్రహ ప్రతిష్ఠతో చరిత్రకు గుర్తింపు

పాలకుర్తి కేంద్రంలో పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్ఠ కోసం శంకుస్థాపన చేయడం ఈ కార్యక్రమంలో ముఖ్య ఘట్టంగా నిలిచింది. మహనీయుల విగ్రహాలు కేవలం స్మారక చిహ్నాలుగా మాత్రమే కాకుండా, వారి జీవితాలను, ఆశయాలను, పోరాటాలను నిరంతరం గుర్తుచేసే స్ఫూర్తి కేంద్రాలుగా నిలుస్తాయని కార్యక్రమంలో పాల్గొన్నవారన్నారు.

పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్ఠ ద్వారా ఆయన చరిత్రను స్థానిక ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, కొత్త తరానికి ఆయన గురించి



తెలుసుకునే అవకాశం కల్పించవచ్చనే అభిప్రాయం వ్యక్త మైంది. చారిత్రక వ్యక్తుల జీవితాలను అధ్యయనం చేయడం, వారి సేవలను గుర్తించడం, సమాజానికి వారి ప్రాధాన్యాన్ని తెలియ జేయడం ద్వారా చరిత్ర పట్ల అవగాహన పెరు గుతుందని పేర్కొన్నారు.

సామాజిక చైతన్యానికి జయంతి వేడుకలు

మహనీయుల జయంతి వేడుకలు వారి జీవితాలను స్మరించుకోవడం తోపాటు, సమాజ చరిత్రను గుర్తుచేసుకునే సందర్భాలు కూడా. ముఖ్యంగా చరిత్రలో తగిన ప్రాచుర్యం పొందని వీరుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం, వారి జీవిత విశేషాలను సేకరించడం, భవిష్యత్ తరాలకు అందించడం అవసరం. ఈ నేపథ్యంలో పాలకుర్తిలో పండుగ సాయన్న జయంతి నిర్వహణ, విగ్రహ ప్రతిష్ఠకు శంకుస్థాపన చేయడం ప్రాధాన్యం సంతరించు కుంది.పండుగ సాయన్న వంటి చారిత్రక వ్యక్తుల జీవితాలను మరింత లోతుగా అధ్యయనం చేసి, వారి చరిత్రను పుస్తకాలు, వ్యాసాలు, సభలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు. పాలకుర్తి సొసైటీ అధ్యక్షుడు మామిండ్ల శ్రీనివాస్, కార్యదర్శి జీడి నిరంజన్, వార్డు సభ్యు లు కవిత, శోభన్, దాసరి అనూష, మధు, కత్తి దస్తగిరి, సొసైటీ మాజీ కార్యదర్శి మామిండ్ల యాకయ్య, మామిండ్ల తప్ప యాకయ్య,జీడి మనోహర్, ముద్దుల బోయిన నరసయ్య, మామిండ్ల సొమ్ములు, రేగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమ్మె

నగరంలో స్పందించిన ఆరోగ్య సేవలు





నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 22 (డీకే చాటింపు): నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో తెలంగాణ అంతట గత తొమ్మిది రోజులుగా ఔట్సోర్సింగ్ దేవుని సమ్మె బాట పట్టారు. ఇదిలా ఉండాలి నిజామాబాద్ జిల్లా ప్రధానంగా నిజాంబాద్ ఆర్మూర్ బోధన్ నగరాలలో ఆరోగ్య సేవలు అర్బన్ సెంటర్లలో బస్తీ దవాఖాన సెంటర్లలో స్తంభించిపోయాయి. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ ఈనెల 13 నుంచి ఉ ద్యోగులు సమ్మ చేస్తున్నారు. ప్రధానంగా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రతి నెల 5వ తేదీలోగా వేతనాలు చెల్లించాలని అంతేకాకుండా హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రధాన డిమాండ్లు పేర్కొన్నారు. గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న మా పట్ల ప్రభుత్వాలు వివక్ష చూపుతున్నారని నాయకులు షాదుల్లా సందీప్ నారాయణ బల్ల మురళి పుష్ప లావణ్య సౌజన్య తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు బాలింతలు వారికి అందాల్సిన టీకాలు ఇ మినైజేషన్ సరిగా అందాక అవస్థలు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా ప్రతిరోజు లాబ్ టెక్నిషన్లు చేసే టెస్టు లు నిలిచిపోయా యి .జిల్లాలో 10 అర్బన్ సెంటర్లు,8 బస్తీ దవాఖానలు,27 పి హెచ్ సి ల పరిధిలో సేవలకు అంతరాయం ఏర్పడుతుంది.

రెగ్యులర్ ఉద్యోగులతో సేవలందిస్తున్నాం.

డి ఎం అండ్ హెచ్ ఓ రాజశ్రీ

నిజామాబాద్ జిల్లాలో 650 వరకు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు సమ్మెలో ఉన్నారని కాగా జిల్లా పరిధిలోని ఆసుపత్రులలో రెగ్యులర్ ఉద్యోగులతో స్టాప్ నర్సులు సూపర్వైజర్లతో చర్యలు తీసుకున్నట్లు డాక్టర్ రాజశ్రీ తెలిపారు. ఆర్బీఎస్కే లో ఉన్న వాహనాలతో మండలాల పరిధిలోని గ్రామాల్లో మెడికల్ ఆఫీసర్లతో పర్యవేక్షణ కై చర్యలు తీసుకు న్నట్లు తెలిపారు. ల్యాప్ టెస్ట్ చేయించు ట కు కూడా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డిఎంహెచ్వో లకు ఆదేశించినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వ పరిధిలో ఉన్నందున నివేదిక మాత్రం పంపుతున్నామని తెలిపారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లు కూడా సమ్మెలో ఉండడంతో రిపోర్టుకు కొంతమేరకు ఇబ్బంది ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.

పీసీసీ ప్రెసిడెంట్ ను కలిసిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు

నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు తమ సమస్యలు తీర్చాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ నిజాంబాద్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి విన్నవించారు. గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నామని పనికి తగ్గ వేతనం ఇప్పించాలని ప్రభుత్వ ఉద్యోగులకు వర్తిస్తున్న సెలవులు వెల్స్ కార్డులు ఇప్పించాలని ఈ సందర్భంగా విన్నవించారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని పరిష్కారానికి కృషి చేస్తానని పిసిసి అధ్యక్షుడు హామీ ఇచ్చారు.

ఎల్‌నినో నేపథ్యంలో సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలి

విద్యుత్, తాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

యాసంగిలో వరి సాగు కు బదులు పప్పు ధాన్యాలుపై అవగా హనకల్పించాలి

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22(డీకే చాటింపు): ఎల్‌నినో ప్రభావంను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వీలుగా రానున్న రోజుల్లో తాగునీరు, విద్యుత్ అవసరాలకు సంబంధించి ఇబ్బందులు తలెత్త కుండా సమగ్ర కార్యా చరణ ప్రణాళికను అమలు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.యాసంగి సీజన్‌లో వరి సాగు చేయకుండా క్షేత్ర స్థాయిలో రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారు లను ఆదేశించారు. సంప్రదాయంగా వస్తున్న వరి పంటకు బదులుగా నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో మొక్క జొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూర గాయలు వంటి ప్రత్యా మ్నాయ పంటలను ప్రోత్సహించాలని, అన్ని శాఖలు సమన్వ యంతో పని చేస్తూ రానున్న రోజుల్లో ఎదురయ్యే విపత్కర పరిస్థితులను సమర్థ వంతంగా అధిగమించా లనిసూచించారు.సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయం లో గురువారం ఎల్ నినో ప్రభావం నేపథ్యం లో చేపట్టాల్సిన చర్యల విషయమై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, వారికి దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో ప్రభావంఅంత కంతకు తీవ్రరూపం దాలుస్తున్న దృష్ట్యా, రానున్న పరిస్థితులను ముందుగానే అంచనా వేసి తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. జలాశయాల్లో అందు బాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియో గించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. యాసంగిలో వరి సాగుకు నీటి సరఫరా అందుబాటులో ఉండే అవకాశం లేనందున వరి సాగు చేయవద్దని గ్రామగ్రామాన రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించా లని అన్నారు. తక్కువ నీటితో, స్వల్ప వ్యవధి లోదిగుబడులుఅందించే ప్రత్యామ్నాయ పంటల గురించి రైతులకు తెలియ జేయాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆయిల్ పామ్, మొక్క జొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూర గాయలు వంటి పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించేలాచూడా లన్నారు. గ్రామస్థాయి లో రైతులతో సమావే శాలు నిర్వహించి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూగర్భ జలాల పరిస్థితి వివరించాలని తెలిపారు. రైతులు నీటి లభ్యతను పరిగణన లోకి తీసుకోకుండా వరి విత్తుకుంటే నష్టపోయే ప్రమాదం ఉన్నందున ముందస్తుగానే వారికి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా అవగాహన కల్పించా లన్నారు.రానున్న ఎనిమిది నుండి పది నెలలకు సంబంధించి



గ్రామాల వారీగా సమగ్ర ప్రణాళికలు రూపొందిం చి పక్కాగాఅమలయ్యే లాచూడాలన్నారు.ప్రతి గ్రామంలో తాగునీటి అవసరాలు, సాగునీటి లభ్యత, భూగర్భ జలాల స్థితి, విద్యుత్ వినియోగం,ప్రత్యామ్నా య పంటల సాగు, నీటి సంరక్షణ పనులపై ముందస్తు అంచనాలు రూపొందించాలని తెలిపారు. పరిస్థితులకు అనుగుణంగా అవస రమైన చర్యలు తీసుకు నేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేయాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ మరింతగా పెరిగే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో అందు బాటులో ఉన్న నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకే వినియో గించేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వచ్చే వర్షాకాలం వరకు జిల్లాలో ఎక్కడ కూడా ప్రజలకు తాగునీటి కొరత తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అవసర మైన చోట యుద్ధప్రాతి పదికన మంచినీటి పైప్ లైన్ల మరమ్మతులు, నూతన నిర్మాణాలు, వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకోవడం వంటి వాటికి ప్రాధాన్య త ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరిస్తూ, నీటి సరఫరా వ్యవస్థలు సక్రమంగా పని చేసేలా అధికారులు బాధ్యతా యుతంగా పని చేయా లన్నారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, ఆర్డీఓ లు రాజేంద్రకుమార్, విజయ కుమారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలతో పుట్టినరోజు వేడుకలు

-ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసిన జాజాపూర్ సర్పంచ్ కాట్రే సంగీత...

నారాయణపేట,(డీకే చాటింపు): ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామ సర్పంచ్ సర్పంచ్ సంగీత తమ పుట్టినరోజు వేడుకల సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు దూరంగా నిర్వహిస్తూ సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం సంతోషంగా ఉందని నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామ సర్పంచ్ సంగీత అన్నారు. సర్పంచ్ సంగీత గురువారం తన పుట్టినరోజు వేడుకలను నిరాడంబరంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు.అలాగే వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ సంగీత మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలను ఆడంబరంగా నిర్వహించడం కంటే ఆపదలో ఉన్నవారికి, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి తమ వంతు సహాయం అందించడం ఎంతో సంతృప్తినిస్తుందని తెలిపారు.సమాజంలో ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని,తమకు సాధ్యమైనంత మేరకు పేదలకు,అవసరంలో ఉన్నవారికి అండగా నిలవాలని కోరారు. భవిష్యత్తులోనూ ప్రజలకు ఉపయోగపడే సామాజిక సేవా కార్యక్రమాలను



కొనసాగిస్తానని పేర్కొన్నారు. సేవే లక్ష్యంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన సర్పంచ్ సంగీతను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కుమ్మరి లక్ష్మణ్, గ్రామస్తులు బొంబాయి రాములు,నీలి రాములు, వడ్ల గోవింద్,పులిమామిడి చంద్రప్ప,ఆలుగడ్డ రవి,నీలి వెంకటేష్,కాట్రే శీను,అరిగే అనిల్,పేరవళ్ళ ఆనంద్, బసవరాజ్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్‌లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం.

మధ్యాహ్న భోజనం అమలులో నిర్లక్ష్యం

కమలాపూర్ హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్.ఎంపై సస్పెన్షన్ వేటు

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22 (డీకే చాటింపు): నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం కమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో మధ్యాహ్నభోజన పథకం అమలులో నిర్లక్ష్యం వహించినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపా ధ్యాయుడు అమర్ సింగ్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. 2026 సెప్టెంబర్ 15 నుంచి 22వ తేదీ వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడంలో నిర్లక్ష్యం జరిగినట్లు పలు వార్తా పత్రికల్లో ప్రచురితమైన కథనా లతో పాటు సంబంధిత అధికారులకు అందిన ఫిర్యాదులపైస్పందించినకలెక్టర్,ఈఉదంతంపై విచారణ జరిపిం చారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం అమలులో అలసత్వం చోటుచేసు కున్నట్లు వెల్లడి కాగా, విచారణ నివేదిక ఆధారంగా, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని ఇంచార్జి హెచ్.ఎం అమర్ సింగ్ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థులకు అందాల్సిన సంక్షేమ పథకాలు, ప్రయోజ నాల అమలులో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఎంత మాత్రం ఉపేక్షించ బోమని ఈ సందర్భం గా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు.

సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి నాదేండ్ల

తెనాలి : తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అండగా నిలుస్తున్నామని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి, తెనాలి శాసనసభ్యులు నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా తెనాలిలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. వివిధ తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న ముప్పై నాలుగు మంది బాధితులకు మొత్తం ఇరవై ఆరు లక్షల రూపాయల విలువైన చెక్కులను అందజేసి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెనాలి నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు ఏడు వందల పద్నాలుగు మంది నిరుపేదలకు సుమారు ఏడు కోట్ల రూపాయల విలువైన సహాయాన్ని పారదర్శకంగా అందించినట్లు వివరించారు. ఖరీదైన వైద్యాన్ని చేయించుకోలేని దీనస్థితిలో ఉన్న సామాన్య ప్రజలకు ఈ నిధి ఎంతో భరోసాగా నిలుస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో వైద్య సాయం అందేలా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటోందని, నిధుల మంజూరులో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతమైన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు

ఎమ్మెల్సీ అభ్యర్థి సామా రామ్మోహన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి: మంత్రి శ్రీధర్ బాబు

రంగారెడ్డి, అక్టోబర్ 22 (డీకే చాటింపు) రంగారెడ్డి జిల్లా పరిధిలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని శంషాబాద్‌లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు శ్రీమతి చిగిరింత పారిజాత నరసింహ రెడ్డి గారి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి లిరాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ నియోజకవర్గాల ఇంచార్జులు మరియు పార్టీ ముఖ్య నాయకులు, జిల్లా కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ సామా రామ్మోహన్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పాలనకు మద్దతుగా నిలుస్తూ విద్యావంతులు, ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి తమ అమూల్యమైన మద్దతు తెలపాలని కోరారు. రాబోయే ఎన్నికల కోసం పార్టీ శ్రేణులన్నీ సమన్వయంతో సన్నద్ధం కావాలని నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మండల, డివిజన్



కమిటీలు పూర్తి చేసుకొని పార్టీని బలోపేతం చేస్తూ అభ్యర్థి గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐపీసీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ ,

ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, టి. రామ్మోహన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, మనోహర్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు దార సింగ్ జాదవ్, పీసీసీ నాయకులు, జిల్లా నాయకులు, మండల, డివిజన్ అధ్యక్షులు వివిధ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
శుక్రవారం,అక్టోబర్,23, 2026

దిగజారుతున్న జీవన ప్రమాణాలు

యుద్ధాలు,చమురు ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, పెరుగుతున్న ప్రభుత్వ అప్పులు దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా సామాన్య, మధ్యతరగతి ప్రజల ఆదాయాలు, కొనుగోలు శక్తి తగ్గి జీవన ప్రమాణాలు రోజురోజుకూ దిగజారుతున్నాయి. దేశవ్యాప్తంగా 2016లో పెద్దనోట్ల రద్దుతో ప్రారంభమైన ఆర్థిక అస్థిరత కరోనా విలయంతో మరింత తీవ్రమైంది. అనంతరం రష్యా?ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియా ఉద్రిక్తతలు, తాజాగా అమెరికా?ఇరాన్ మధ్య జరుగుతున్న ఘర్షణలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా మన దేశం చమురు, గ్యాస్ అవసరాల్లో సుమారు 85 శాతం ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న నేపథ్యంలో అంతర్జాతీయ పరిణామాల ప్రభావం భారత్‌పై తీవ్రంగా పడుతోంది. హోర్మూజ్ జలసంధి చుట్టూ నెలకొన్న ఉద్రిక్తతలతో చమురు సరఫరా, రవాణాపై అనిశ్చితి పెరగడంతో ముడి చమురు ధరలు భారీగా పెరిగే పరిస్థితి ఏర్పడింది. చమురు ధరలు పెరిగితే దాని ప్రభావం కేవలం పెట్రోల్, డీజిల్‌కే పరిమితం కాదు. రవాణా ఖర్చులు పెరగడంతో నిత్యావసర వస్తువులు, కూరగాయలు, ఆహార పదార్థాల ధరలు కూడా పెరుగుతాయి. ఇప్పటికే పెరుగుతున్న ద్రవ్యోల్బ ణంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. రిజర్వ్ బ్యాంక్ గణాంకాల ప్రకారం ఆహార ద్రవ్యోల్బణం 5.33 శాతానికి చేరిన పరిస్థితుల్లో కూరగాయల ధరలు కూడా అధిక స్థాయిలో కొనసాగుతున్నాయి. ఆదాయాలు పెరగకపోగా ఖర్చులు పెరగడంతో ప్రజల కొనుగోలుశక్తి తగ్గి జీవన ప్రమాణాలు దిగజారుతున్నాయి. ఇదే సమయంలో దేశంపై పెరుగుతున్న అప్పుల భారం మరో ఆందోళనకర అంశంగా మారింది. కేంద్ర ప్రభుత్వం 2021లో వెల్లడించిన గణాంకాల ప్రకారం అప్పు రూ. 138. 66 లక్షల కోట్లు ఉండగా, కేవలం ఐదేళ్లలో మరో రూ. 62. 5 లక్షల కోట్ల అప్పు పెరిగి మొత్తం రూ. 201. 17 లక్షల కోట్లకు చేరిందని గణాంకాలు పేర్కొంటున్నాయి. అంటే సగటున ప్రతి భారతీయుడి తలపై సుమారు రూ. 1. 36 లక్షల అప్పు భారం ఉన్నట్లవుతోంది. అభివృద్ధి పేరుతో తీసుకుంటున్న ఈ రుణాల్లో గణనీయమైన భాగం వడ్డీల చెల్లింపులకే వెచ్చించాల్సి వస్తుండటంతో ప్రభుత్వ ఖజానాపై భారం పెరుగుతోంది. రుణాలు తీసుకుని సంపద, ఉద్యోగాలు, ఉత్పాదక రంగాలు పెరగాల్సిన చోట అవి ప్రజల జీవితాలను మెరుగుపరచకపోతే భవిష్యత్ తరాలపై మరింత రుణభారం పడే ప్రమాదం ఉంది. దేశ ఆర్థికాభివృద్ధి గణాంకాలు ఒకవైపు ఆశాజనకంగా చూపుతున్నప్పటికీ, సామాన్యుల వాస్తవ పరిస్థితులు మరో విధంగా ఉన్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తగ్గడం, ఖాళీ ప్రభుత్వ పోస్టులు భర్తీ కాకపోవడం, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలు పెరగడం యువతలో ఆందోళన కలిగిస్తోంది. ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తా మన్న హామీలకు అనుగుణంగా అవకాశాలు లభించకపో వడంతో యువత నిరాశకు గురవుతోంది. ఉద్యోగాల కోసం పోరాడుతున్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు వారిపై కఠిన చర్యలకు దిగడం ప్రజాస్వామ్య వ్యవస్థలో చర్చనీయాంశంగా మారుతోంది. మరోవైపు ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి వ్యవసాయ రంగంపై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది. నీటి నిల్వలు తగ్గిపోవడం, సాగునీరు, తాగునీటి సమస్యలు, వర్షాలపై ఆధారపడిన రైతుల్లో ఆందోళన పెరగడం భవిష్యత్ ఆహార భద్రతపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ముడి చమురు ధరల పెరుగుదల, ట్రంప్ సుంకాలు, కార్పొరేటీకరణ ప్రభావంతో అసంఘటిత కార్మికుల పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది.



ప్రజా వీరుడు పండుగ సాయన్న

కలెక్టరేట్ లో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు



జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్22,(డీకే చాటింపు) నిజాం నిరంకుశత్వానికి, భూస్వామ్య వ్యవస్థ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి, ఆకలితో అలమటించే నిరుపేదల కడుపు నింపిన బహుజన వీరుడు ప్రజా వీరుడు, తెలంగాణ రాబిన్ హుడ్ 'పండగ సాయన్న' జయంతి ఉత్సవాలను గురువారం జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హాజరై పండుగ సాయన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజా వీరుడు, తెలంగాణ రాబిన్ హుడ్ గా పిలవబడే పండుగ సాయన్న నిజాం నిరంకుశ పాలన కు వ్యతిరే కంగా అణగారిన వర్గాల ఆకలి తీర్చేందుకు ఆనాడు నిజం ప్రభువుల ధాన్యం కారాగాన్ని కొలగొట్టి వాటిని పేదలకు పంచి పెట్టేవాడు అని అన్నారు. ధనవంతుల నుండి, పెట్టు బడుదారుల వ్యవస్థ నుండి భూస్వాముల నుండి, అణగారిన వర్గాలను అణిచివేతకు గురి కాకుండా వారి పై తిరుగుబాటు చేశాడన్నారు. తెలంగాణ ప్రాంత వాసిగా మహబూబ్ నగర్ జిల్లాలో పుట్టిన పండుగ సాయన్న నిజాం పాలన పై అలుపెరుగని పోరాటం చేశాడని ఆయన చిన్నప్పటి నుండే పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప మహనీయుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బీసీ వెల్ఫేర్ అధికారి జయరాజ్, కలెక్టరేట్ ఏ ఓ కిషన్, సిబ్బంది , బీసీ సంఘాల నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

బాసర బ్రిడ్జి గోదావరి నదిలో దుర్గామాత విగ్రహాల నిమజ్జనం

బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్





నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్22 (డీకేచాటింపు): నిజామాబాద్ జిల్లాలో గత పది రోజులుగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి విజయదశమి అనంతరం భవాని స్వాములు ప్రజలు కలిసి దుర్గామాతల నిమజ్జనం బాసర వద్ద గల గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. బుధవారం అర్ధరాత్రి నుండి నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల బాసర బ్రిడ్జి వద్ద దుర్గామాత విగ్రహాల నిమజ్జన బందోబస్తు ఏర్పాట్లనునిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, పర్యవేక్షించారు.పోలీస్ కమిషనర్ మాట్లాడు తూ సిబ్బంది తమ విధుల పట్ల నీకచ్చిగా ఉండాలని అన్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఉన్న లేదా ఎలాంటి సమాచారం తెలిసిన తమపై స్థాయి అధికారులకు హుటా హుటిన తెలియజేయా లని తెలిపారు. ఎక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిబ్బందితగు జాగ్రత్తలు తీసుకోవా లని తెలియ జేశారు. బందోబస్తు లో అన్నిరకాలతగు జాగ్రత్తలు తీసుకోవా లని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలందరూ సంబంధిత పోలీసు అధికారులకు మరియు ట్రాఫిక్సిబ్బందికి సహక రించగలరని అన్నారు. ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి, స్పెషల్ పార్టీ సిబ్బంది ఉన్నారు.ఎ.ఆర్ ఎ.సి.పి కృష్ణ , సి.ఐ శ్రీనివాస్ , ఎస్.ఐ లు , స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు కమిషనర్ వెంట ఉన్నారు.

పండుగ సాయన్న ధైర్య సాహసాలు అందరికీ స్ఫూర్తిదాయకం

జయంతి వేడుకలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, కలెక్టర్ ఇలా త్రిపాఠి





నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22 (డీకే చాటింపు): అణగారిన, బడుగు బలహీన వర్గాల వారి కోసంపండుగసాయన్న కనబరచిన ధైర్య సాహసాలు, చూపిన తెగువ అందరికీ స్ఫూర్తిదాయకం అని రాష్ట్ర శాసన మండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నరూ. పండుగ సాయన్న 174వ జయంతిని ప్రభుత్వ ఆదేశాల మేరకు వెనుక బడినతరగతులసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారంనిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయంప్రధానసమావేశ మందిరంలో అధికారి కంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరు కాగా, కలెక్టర్ ఇలా త్రిపాఠి, నగర మేయర్ కే.ఉ మారాణి, మాజీ ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంత్ రావు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ తదితరులు పాల్గొని పండుగ సాయన్న చిత్ర పటానికి పూలమాలలు వేసిఘనంగానివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, పండుగ సాయన్న ఒక వ్యక్తిగా కాకుండా మహాశక్తిగా మారి ఆనాటి దొరల భూస్వాముల, అరాచ కాలకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన ధీరుడుఅని కొనియా డారు. సామాజిక అసమానతలు, అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలిచి పోరాటం సాగించిన సాయన్న సాహసం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని, ఆయన కేవలం ఒక్క ముదిరాజ్ వర్గానికే కాకుండా అన్ని వర్గాల వారికి ఆరాధ్యుడని అన్నారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, బీ.సీలకు జనాభా నిష్పత్తి మేరకు సరైన ప్రాతినిధ్యం కల్పించేందుకు కుల గణన జరిపించిందని, కేంద్రంఆమోదం తెలుప నప్పటికీస్థానికసంస్థల్లో బీ.సీలకు మున్సిపల్ మేయర్, చైర్మన్ పదవులను 53 శాతం కేటాయించబడేలా చూశామన్నారు. ముదిరాజ్లు రాజ్యాధి కార సాధన దిశగా పండుగ సాయన్న స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, భూస్వాములు, జమిందార్ల ఆగడాలు హెచ్చు స్థాయిలో ఉన్న ఆనాటి రోజుల్లోనే పండుగ సాయన్న వారికి వ్యతిరేకంగా బడుగు, బలహీన వర్గాల వారి కోసం చేసిన పోరాటం ఎంతో గొప్పదని అన్నారు. ఆయన స్ఫూర్తితో నేటి తరం వారు ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యతోనేఅన్నిరంగాలలో రాణించడం జరుగు తుందని, భావితరా లకు చక్కటి భవిష్యత్తు ను అందించేందుకు, వారి హక్కులను వారు సాధించుకునేందుకు బాలబాలికలు అందరి ని తప్పనిసరిగాచదివి చాలనిపిలుపునిచ్చారు మహనీయులను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరు పాటుపాడాలనే సదాశయంతోప్రభుత్వం మహనీయుల జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహి స్తోందని అన్నారు. ఈ క్రమంలో పండుగ సాయన్న జయంతిని అధికారికంగా జరుపు కోవడంఎంతో ఆనందం కలిగించిందనిఅన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, జిల్లా బీ.సీ సంక్షేమ శాఖ అధికారి సాయి కుమార్, నుడా చైర్మన్ కేశ వేణు, నిజామా బాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, బి.రామకృష్ణ, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు కే.రమేష్, మెతుకు శివ, రవిరాజ్, నారాయణ, బీ.సీ సంఘాల నాయకులు, వివిధశాఖల అధికారు లు,ఉద్యోగులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలోపండుగసాయన్న జయంతి వేడుకలు



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 22(డీకే చాటింపు): నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు కార్యాలయంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు అదనపు డి.సి.పి (అడ్మిన్) శ్రీ ఎన్. శుభం ప్రకాష్ ఘనంగా నిర్వహించడం జరిగింది. అదనపు డి.సి.పి (అడ్మిన్) మాట్లాడుతూ నిరంకుశ నిజాం పాలనలో దేశ్ ముఖ్ లు , దొరలు , భూస్వా ముల అణచివేతతో పేద ప్రజలు అల్లాడి పోతున్న కాలంలో పుట్టిన పండుగ సాయన్న ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ఎదిరించే తెగువ ఉన్న నిజమైన ప్రజానాయకుడు అణగారిన వారికి ఆకలి తీర్చడమే ఆయన చేసిన అసలు సిసలైనటువంటి విప్లవం. ఆయన వీరత్వాన్ని పేదల పట్ల ఆయన చూపిన ప్రేమను నాటి జానపద కళాకారులు 12 మెట్ల కిన్నెర ద్వారా విరోచితంగా గానం చేస్తూ నేటికీ నేటి తరాలకు అందిస్తు న్నారు. పండుగ సాయన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో సమాన త్వం కోసము అనగా రిన వర్గాల అభ్యున్నతి కోసం మనమంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో ఎ.ఓ ఆసియా భేగం , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మల్లేష్ , ఆఫీస్ సూపరింటెం డెంటులుశంకర్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ ధరణి , పోలీస్ కార్యాలయం సిబ్బంది , సి.సి.ఆర్.బి సిబ్బంది , సి.ఎస్.బి సిబ్బంది , ఐ.టి కోర్ సిబ్బంది , పోలీస్ కంట్రోల్ రూశీ సిబ్బంది , సెంట్రల్ కాంప్లెంటు సెల్ సిబ్బంది తదితరులు హాజరుకావడం జరిగింది.

దత్తన్న హలై భలే కార్యక్రమానికి హాజరైనరాష్ట్ర అధ్యక్షులు జగన్నాథం



హైదరాబాద్, (డీకే చాటింపు) ది అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొలే జగన్నాథం దత్తన్న హలై భలే నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన దానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు జగన్నాథం గౌరవ అధ్యక్షురాలు సావిత్రి పట్నాల ద్వారా ఉపాధ్యక్షురాలు ఉప్పోజి వరలక్ష్మి, ఉపాధ్యక్షురాలు కళావతి, యూత్ అధ్యక్షులు కవులే అభిషేక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటూరు పాల్గొని వారికి పుష్ప గుచ్ఛముతో శుభాకాంక్షలు తెలియజేశారు.జై విశ్వకర్మ

ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ నూతన కార్యవర్గం ఎన్నిక

నూతన కార్యవర్గ సభ్యులకు కమిటీ సభ్యుల శుభాకాంక్షలు



క్యాతన్ పల్లి(డీకే చాటింపు):ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో వివిధ పదవులకు నూతన సభ్యులను ఎంపిక చేశారు. నూతన కార్యవర్గ వివరాలు ఇలా ఉన్నాయి. గౌరవ అధ్యక్షులు: జెట్టి శ్రీనివాస్, అధ్యక్షులు: కల్వల సంపత్, ప్రధాన కార్యదర్శి : గజ్జల తిరుపతి, ఉపాధ్యక్షులు : వి. నాగభూషణం, ట్రెజరర్ : తూముల సురేష్, ప్రచార కార్యదర్శి : ఎం. సరేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరికీ కమిటీ సభ్యులు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. నూతన కార్యవర్గం సమష్టిగా పనిచేస్తూ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తూ, సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ట్రస్ట్ అభివృద్ధికి, ప్రజాసేవకు కృషి చేయాలని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

కేటీఆర్ కు ను కలిసిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య...



బెల్లంపల్లి (డీకే చాటింపు)బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను గురువారం బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గంలో బీ ఆర్ ఎస్ పార్టీ అభివృద్ధి ఎలావుందో కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ గెలిపించే దిశగా కృషి చేయాలనీ వారు సూచించారు.

అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన హైదరాబాద్ మాజీ మేయర్, తీగల కృష్ణా రెడ్డి

మహేశ్వరం(డీకే చాటింపు) విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకుని మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు, గ్రామస్తులకు మాజీ ఎమ్మెల్యే, హైదరాబాద్ మాజీ మేయర్, తీగల కృష్ణా రెడ్డి దసరా శు భాకాంక్షలు తెలియజేశారు.లిఈ సందర్భంగా ఆయన గ్రామంలోని బురుజు వద్ద అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, జెండాను ఆవిష్కరించారు. అనంతరం మీర్‌పేట్‌లోని ప్రసిద్ధ శ్రీ నర్మదా కాశీ విశ్వనాథ ఆలయంలో జరిగిన రావణ సంవరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ తీగల విక్రమ్ రెడ్డి, తీగల నితీష్ రెడ్డి, దినేష్ రెడ్డి మాజీ సర్పంచ్ పాండు గౌడ్, తీగల సాయి రెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



భూ రీ-సర్వే, భూభారతి దరఖాస్తుల

పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలి..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...

బెల్లంపల్లి (డీకే చాటింపు) భూ రీ-సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం చాకపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ రికార్డుల ప్రక్షాళన, సర్వే ప్రక్రియ అమలు, సర్వే పనులలో పారదర్శకత, ఖచ్చితత్వం తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, భూ రీ-సర్వే ప్రక్రియను సమర్థవంతంగా, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మనోజ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, తాండూర్ మండల తహసిల్దార్ జ్యోత్స్న లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి తాండూర్ మండల పరిధిలో చేపట్టిన భూ రీ-సర్వే పనుల పురోగతి, భూభారతి పథకం క్రింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై సమగ్రంగా సమీక్షించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న



దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. రైతులు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు భూ రికార్డులకు సంబంధించిన సమస్యలను నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిష్కరించాలని తెలిపారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా భూ రీ-సర్వే పనులను వేగవంతం చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు, ప్రజలకు సత్వర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

జలసిరిని ఒడిసిపట్టిన భూలక్ష్మి క్యాంప్ రైతులు

నీటి సంరక్షణకు ఆదర్శం

నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 22 (డీకే చాటింపు): దేశానికి రైతు వెన్నెముక లాంటి వారైతే ఆ రైతుల నుంచి పుట్టిన ఆలోచన నీటి కుంటలు ఏర్పాటు. జలసిరిలో భాగంగా ప్రభుత్వం అనేక పథకాలు చేపడుతుండగా బోధన్ మండలంలోని భూలక్ష్మి క్యాంపు నీటిని ఓడిసిపట్టుటలో 15 సంవత్సరాల క్రితమే నీటి వినియోగం పంటల సంరక్షణకు నడుం బిగించారు. 2015-16 లో నీటి లభ్యత తక్కువగా ఉండి పంటలు ఎండిపోయి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు ఈరోజు అదే గ్రామంలో నీటి కుంటలు ఏర్పాటు ద్వారా సస్యశ్యామలంగా సాగు చేస్తున్నారు. నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని భూలక్ష్మి క్యాంపు మంజీరా నది పర్వాహక ప్రాంతంలో చివరికి ఉండగా నీరు అందక రైతులు ఎన్నో అష్ట కష్టాలు పడ్డారు. మా అష్ట కష్టాల్లో నుంచి వచ్చిన ఆలోచన నీటి కుంటలు ఏర్పాటు. నీటి కుంటల ఏర్పాటుతో 845 ఎకరాలలో పంటలు సాగు చేస్తున్నట్లు సర్పంచ్ బాల్‌రెడ్డి, రైతులు వెంకట్ రెడ్డి, గోవింద్ రెడ్డి ,శివ శంకర్ రెడ్డి తదితరులు వివరించారు.

గ్రామం:భూలక్ష్మిక్యాశీపు - మండలం:బోధన్ - జిల్లా : నిజామాబాద్
జనాభా: 845 - పంట విస్తీర్ణం:965 ఎకరాలు
నీటి కుంటలు:35 - నీటి సామర్థ్యం:97 కోట్ల లీటర్లు

పంటలు పండించడానికి వర్షాధారం తోడుగా నీటి కుంటలు 25 ఎకరాల్లో ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు, వ్యవసాయానికి నిరందించడమే కాకుండా అదనంగా చేపలు పెంచి కూడా ఆదాయం పొందుతున్నట్లు వివరించారు. ఎలినీనో ప్రభావం ఒకవైపుండగా నీటిని ఒడిసి పట్టుటలో రైతులు విజయం సాధించారు. ఈ నీటి కుంటల సాగుపై చుట్టుపక్కల రైతులే గ్రామాల వారు చూస్తూ తమ కులాల్లో కూడా ఇలాంటివి ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. నీటి కుంటల ఏర్పాటు ద్వారా బోరు



బావులు కూడా నీళ్లు సమృద్ధిగా పోస్తున్నాయని తెలిపారు. నీటి కుంటల ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించి రైతుల అభివృద్ధికి కృషి చేయాలని విన్నవించారు. గ్రామాన్ని వ్యవసాయ క్షేత్రాలను డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు ఎంపీడీవో వ్యవసాయ అధికారులు సందర్శించి రైతులు చేస్తున్న ఈ సాగుపై అభినందిస్తూ పూర్తి సహకారం అందిస్తా మని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ విధానం రాష్ట్రస్థాయిలో ఆదర్శంగా నిలుస్తుందని రైతులను సర్పంచును అభినందించారు.

ఏఐపీసీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ కి ఘన సన్మానం

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో
శాలువా కప్పి సన్మానించిన మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు

రంగా రెడ్డి, అక్టోబర్ 22 (డీకే చాటింపు) ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (ఏఐపీపీ) చైర్ పర్సన్ గా నియమితులైన మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ ని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ రోజు శంషాబాద్ లోని మల్లిక కన్వెన్షన్ లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దుద్దుళ్ల శ్రీధర్ బాబు .. ఎమ్మెల్యేలు రంగారెడ్డి , రామ్మోహన్ రెడ్డి మనోహర్ రెడ్డి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ గారు, రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగురింత పారిజాత నరసింహారెడ్డి , మేడ్చల్ డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ , వికారాబాద్ డీసీసీ అధ్యక్షులు ధారా సింగ్,కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి , ఆయా నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జులు, కార్పొరేషన్ చైర్మన్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో మధుయాష్కి ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రెండుసార్లు పార్లమెంట్ సభ్యుడిగా పని చేసిన



మధుయాష్కి తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేశారని.. వారికి ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మన్ గా నియమించడం అభినందనీయమన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

పంట అవశేషాలను కాల్చితే జరిమానా

-జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్... - నారాయణపేట మండలం సింగారం రైతు వేదికలో...

నారాయణపేట,(డీకే చాటింపు): రైతులు పంట అవశేషాలను కాల్చితే జరిమానా విధిస్తామని నారాయణపేట జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ తెలిపారు.నారాయణపేట మండలం సింగారం గ్రామ రైతు వేదికలో గురువారం నిర్వహించిన ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ మాట్లాడుతూ రైతులు ఇకనుంచి పంట అవశేషాలను కాల్చితే పంచాయతీ పరిధిలో జరిమానా విధిస్తామని హెచ్చరించారు.పంటల అవశేషాలను కాల్చడం వల్ల భూసారం తగ్గుతుందని,నీటి నిల్వ శాతం తగ్గుతుందని, గాలి కాలుష్యం పెరుగుతుందని తెలిపారు. దీంతో పాటు హానికరమైన వాయువులు విడుదల అవుతాయన్నారు.కావున అవశేషాలను నేలలో కలపడం,పశువులకు మేతగా వినియోగించాలని అన్నారు. అలాగే నీటి వనరులు లేనందున వరి పంట వద్దని, పంట మార్పిడి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల



వ్యవసాయ అధికారి దినకర్, నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి భారతి,ఏఈవోలు ప్రకాష్, రాజేష్,అంజమ్మ,అనిల్, సుధాకర్ రెడ్డి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు, బాలికలపై జరుగుతున్న

దాడులను అరికట్టాలి

కరీంనగర్ : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఐఈఎ) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు మంకమ్మతోటలోని వాజేశ్వరి డిగ్రీ ఉమెన్స్ కళాశాలలో మహిళలు, బాలికలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు.స్ఫ్ ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు శ్రీరాముల సంజన మాట్లాడుతూ.. 80 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువవుతోందని అన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నప్పటికీ అవి కేవలం కాగితాలకే పరిమితమవుతున్న పరిస్థితి దేశంలో కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై దాడులు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా రక్షణ చట్టాలను వకడ్బందీగా అమలు చేయడంలో విఫలమవుతున్నాయని విమర్శించారు.దేశంలో ప్రతిరోజూ ఏదో ఒక చోట మహిళలు, బాలికలపై దాడులు జరుగుతున్నాయని, ఇటువంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు మరింత కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇటీవల బీహార్‌లో మైనర్ బాలికపై జరిగిన దాడి, ఢిల్లీలో మైనర్ బాలికపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని గోదావరిఖనిలో మహిళపై జరిగిన హత్య ఘటన కూడా కలవరపరిచిందన్నారు.గత కొంతకాలంగా మహిళలు, బాలికలపై వరుసగా దాడులు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు వాటిని అరికట్టేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన "బేటీ బచావో..



బేటీ పడావో" నినాదం కేవలం ప్రచారానికే పరిమితం కాకుండా, మహిళలు మరియు బాలికలకు భద్రత కల్పించేలా ఆచరణలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే మహిళా రక్షణ చట్టాలను, సంబంధిత ప్రత్యేక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, మహిళా రక్షణ చట్టాలపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని కోరారు.మహిళలకు, బాలికలకు భద్రత కల్పించే వరకు ఐఈఎ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకురాళ్లు రమ్య, శృతి, శిరీష, స్వాతి, శ్రీజ, తేజ, తేజస్విని, చరణ్య తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ

ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

హుజురాబాద్ : బిజెపి హుజురాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మొక్కలు నాటారు. మొక్కలు నాటారు.ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజురు మాట్లాడుతూ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారు దేశం కోసం, సమాజం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని అన్నారు. భారతీయ జనసంఘ్‌కు ఆయన అందించిన సేవలు, పార్టీ సిద్ధాంతాల నిర్మాణంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారు ప్రతిపాదించిన "ఏకాత్మ మానవవాదం" భారతీయ జీవన విధానం, సంస్కృతి, విలువలకు అనుగుణంగా సమాజంలోని ప్రతి వ్యక్తి సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకున్న గొప్ప ఆలోచనా విధానమని తూర్పాటి రాజు తెలిపారు.సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలనే "అంత్యోదయ" సిద్ధాంతాన్ని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారు దేశానికి అందించారని అన్నారు. పేదలు, బలహీన వర్గాలు, అణగారిన ప్రజల సంక్షేమమే నిజమైన ప్రజాసేవకు ప్రామాణికమని ఆయన చూపించిన మార్గంలో ప్రతి బీజేపీ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారి అంత్యోదయ స్ఫూర్తిదాయకంగ పేదలకు ఇళ్లు, ఉచిత వైద్యం,ఉచిత రేషన్,బ్యాంకు ఖాతాలు, గ్యాస్ కనెక్షన్లు, మరుగుదొడ్లు, తాగునీరు, రైతులకు సంక్షేమ పథకాలు వంటి అనేక కార్యక్రమాల లక్ష్యం సమాజంలోని చివరి వ్యక్తిని అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలియజేశారు .దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారి ఆశయాలు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని, ఆయన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సమాజంలోని పేదలు, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని తూర్పాటి రాజు అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు,జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ పట్టణ ప్రధాన కార్యదర్శులు తిప్పబత్తిని రాజు గంట సంపత్ 23వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ దుర్గ పట్టణ ఉపాధ్యక్షులు ఇల్లందుల ప్రణీత్ పట్టణ కార్యదర్శిలు కుసుమ సమ్మయ్య బోడిగే రాధా బోరగాల సారయ్య నీలం రవీందర్ గంధం అనిల్ పురాణం శ్రీనివాస్ తూర్పాటి రామచంద్రం పర్ధం విజయ్ తూర్పాటి రాజ్ కుమార్ తూర్పాటి రమేష్ భూతం సాయిరాం తూర్పాటి ఐలయ్య తూర్పాటి సురేష్ తూర్పాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎండీఏ సరికొత్త మాస్టర్ ప్లాన్..

చిరు వ్యాపారుల కోసం వెండర్ జోన్లు

హైదరాబాద్, : హైదరాబాద్ నగరంలో చౌరస్తాలు, రోడ్ల పక్కన ఉన్న చిన్న చిన్న ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా కాపాడేందుకు, వాటి ద్వారా ఆదాయం పొందేందుకు హెచ్ఎండీఏలోని హుమ్టా సరికొత్త ప్రణాళిక రూపొందించింది. అక్రమ ఆక్రమణలను అరికట్టడంతో పాటు ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు ఈ స్థలాల్లో వెండర్ జోన్లు ఏర్పాటు చేసి షాపులు నిర్మించాలని నిర్ణయించారు. మొదటి దశలో అమీర్ పేట జంక్షన్, సత్యం థియేటర్ ఎదురుగా ఉన్న స్థలాల్లో ఈ వెండర్ జోన్లను అభివృద్ధి చేయనున్నారు. ఇక్కడ షాపులను నిర్మించి చిరు వ్యాపారులకు అద్దెకు ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి శాశ్వత ఆదాయం సమకూరుతుందని అధికారులు భావిస్తున్నారు. హైదరాబాద్ నగరంలో ఆక్రమణల బారిన పడుతున్న చిన్నచిన్న ప్రభుత్వ స్థలాలను పరిరక్షించడంతో పాటు వాటి ద్వారా ప్రభుత్వానికి అదనపు ఆదాయం సమకూర్చే దిశగా హెచ్ఎండీఏ పరిధిలోని హుమ్టా కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలోని ప్రధాన చౌరస్తాలు, రోడ్ల సమీపంలో నిరుపయోగంగా ఉన్న చిన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి, వాటిని ఆధునిక వెండర్ జోన్ల రూపంలో అభివృద్ధి చేయాలని భావిస్తోంది. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధుల్లోని పలు ప్రాంతాలలో ఈ సరికొత్త ప్రణాళికను అమలు చేయడానికి అధికారులు పకడ్బందీ సన్నాహాలు చేస్తున్నారు.నగరంలో చాలా చోట్ల ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలు, ఫుట్‌పాత్‌లను కొందరు ఆక్రమించుకుని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీనివల్ల నిత్యం



తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుండగా.. ప్రభుత్వానికి చెందిన విలువైన ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయి.

ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు హుమ్టా అధికారులు చక్కని ప్రణాళిక సిద్ధం చేశారు. ఆయా స్థలాల్లో చిన్నచిన్న శాశ్వత షాపులునిర్మించి వాటిని రోడ్డు పక్కన వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులకు అద్దెకు కేటాయించనున్నారు. దీనివల్ల ఆ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోవడం తో పాటు ప్రభుత్వ భూములు కబ్జాదారుల నుంచి సురక్షితంగా ఉంటాయి. అంతేకాకుండా చిరు వ్యాపారులకు శాశ్వత ఉపాధి లభించి వారి జీవనోపాధి మెరుగుపడుతుంది.

నలుగురు జెన్‌జీలకు కోటంరెడ్డి టిక్కెట్లు



నెల్లూరు, : ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో సరికొత్త నాయకత్వానికి బాటలు వేసే దిశగా అధికార కూటమి వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. రాజకీయాల్లో పేరుకుపోయిన సంప్రదాయ మూస ధోరణిని బద్దలు కొడుతూ, డిజిటల్ యుగంలో పెరిగిన జెన్ జీ యువతను ప్రత్యక్ష ప్రజా జీవితంలోకి ఆహ్వానించాలన్న సరికొత్త కాన్సెప్ట్‌ను తెరపైకి తెస్తోంది. తలలు పండిన తర్వాతే ప్రత్యక్ష ఎన్నికల్లోకి రావాలన్న పాతకాలపు నిబంధనలను పక్కనపెట్టి, సమాజం పట్ల బాధ్యత, సామాజిక చైతన్యం, యువ రక్తంలో ఉన్న ఫైర్‌ను గుర్తించి వారిని కార్పొరేటర్లు, కౌన్సిలర్లుగా నిలబెట్టేందుకు క్షేత్రస్థాయిలో కసరత్తు ముమ్మరం చేసింది.ఈ విప్లవాత్మక మార్పునకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తీసుకున్న తాజా నిర్ణయం ఒక బలమైన నాందిగా నిలిచింది. తన నియోజకవర్గ పరిధిలోని నగరపాలక సంస్థ డివిజన్లలో నలుగురు యువ జెన్ జీ అభ్యర్థులకు టిక్కెట్లు కేటాయించడమే కాకుండా, వారి ఎన్నికల ఖర్చు మొత్తాన్ని తానే స్వయంగా భరిస్తానని ఆయన ప్రకటించడం రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. రాజకీయాలంటే కేవలం ధనబలం, కుల సమీకరణాలు, పాతతరం నేతలకే పరిమితం కాదనే స్పష్టమైన సందేశాన్ని ఇది ప్రజల్లోకి పంపింది. ఇదే మోడల్‌ను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కీలక నగరాలు, మేజర్ మున్సిపాలిటీల్లో అమలు చేసి, విద్యావంతులైన యువతను రాజకీయాల్లోకి లాగాలని కూటమి పెద్దలు భావిస్తున్నారు. ప్రస్తుత సమాజంలో ఓటరు నాడిని పరిశీలిస్తే.. సాంకేతికత, ఆధునిక ఆలోచనలు, వేగవంతమైన నిర్ణయాలు తీసుకునే నాయకత్వాన్నే నేటి తరం కోరుకుంటోంది. సోషల్ మీడియా ద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చే యువతీయువకులు పాలనా వ్యవస్థలో భాగస్వాములయితే స్థానిక సంస్థల పనితీరు సమూలంగా మారుతుందని కూటమి విశ్లేషిస్తోంది.ఈ సరికొత్త ప్రయోగం వెనుక ఉన్న అసలు రాజకీయ లక్ష్యం భవిష్యత్ నాయకత్వ నిర్మాణం . టీడీపీ, జనసేన శ్రేణుల్లో రాబోయే రెండు మూడు దశాబ్దాల రాజకీయాలను శాసించగల బలమైన ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకత్వాన్ని ఈ మున్సిపల్ పోరు నుంచే తయారు చేయాలని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లక్ష్యంగా పెట్టుకున్నారు. క్షేత్రస్థాయిలో వార్డు, డివిజన్ స్థాయి నుంచే ప్రజలతో మమేకమై పనిచేసే నాయకులను తీర్చిదిద్దడం వల్ల పార్టీల సంస్థాగత పునాదులు మరింత పటిష్టమవుతాయని వారు గట్టిగా విశ్వసిస్తున్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కేవలం పార్టీల బలపరీక్షగానే కాకుండా.. సంప్రదాయ పాతతరం రాజకీయాలకు, ఆవేశం-ఆలోచన కలగలిసిన కొత్తతరం ఆలోచనలకు మధ్య జరిగే పరివర్తనగా మారనున్నాయి. యువతకు టిక్కెట్లు ఇవ్వడంతో పాటు వారిని గెలిపించుకోగలిగితే, ఏపీ రాజకీయాల్లో ఇదొక సువర్ణ అధ్యాయంగా మిగిలిపోనుంది. ఒకప్పుడు రాజకీయాలంటే భయపడి దూరంగా ఉన్న విద్యావంతులైన యువత, నేడు స్థానిక పాలనను తమ చేతుల్లోకి తీసుకునేందుకు సిద్ధమవుతుండటం రాష్ట్ర ప్రజాస్వామ్య వ్యవస్థకు శుభపరిణామం అవుతుందనడంలో సందేహం లేదు.

రిజిస్ట్రేషన్లపై సర్కార్ ఉక్కుపాదం



హైదరాబాద్, : మరోసారి ల్యాండ్ పాలిటిక్స్ తెరపైకి వచ్చాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కేటాయింపులు, రిజిస్ట్రేషన్లపై రేవంత్ రెడ్డి సర్కార్ ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమైంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్వర్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సన్నిహితులకు భూబదలాయింపులపై సమగ్ర విచారణ జరిపేందుకు ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది.బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పలు భూముల అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిపుణుల బృందాన్ని రంగంలోకి దించింది. సాంకేతిక, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ ఎ. శ్రీదేవసేన చైర్‌పర్సన్ గా ఓ కమిటీని ఏర్పాటు చేసింది. స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు దీనికి కన్వీనర్ గా వ్యవహరించనున్నారు. జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో పాటు, ఏయే జిల్లాల పరిధిలోని భూములపై విచారణ జరుగుతుందో ఆయా జిల్లాల కలెక్టర్లు సభ్యులుగా ఉంటారు.తెలంగాణ అసెంబ్లీలో 22ఏ దుర్వినియోగం, నిషేధిత భూముల పరిధిపై జరిగిన వాడీవేడి చర్చ ఈ హైలెవల్ కమిటీ ఏర్పాటుకు ప్రధాన కారణమైంది. గత కేసీఆర్ ప్రభుత్వ కాలంలో ప్రభుత్వ భూములు, సీలింగ్ మిగులు భూములు, అసైన్డ్ భూములు, జాగీర్, భూదాన్, ఇనామ్, అటవీ భూములతో పాటు చెరువులు, కుంటల పరివాహక ప్రాంతాల భూములను 22ఏ జాబితా నుంచి నిబంధనలకు విరుద్ధంగా తొలగించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. మార్పిడి చేసి ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారన్న ఈ అంశంపై అసెంబ్లీలో పెద్ద ఎత్తున గందరగోళం చెలరేగడంతో, పరిపాలనాపరమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఈ విచారణ కమిటీకి రేవంత్ సర్కార్ విస్తృతమైన అధికారాలను కల్పించింది. సిద్దిపేట, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, జయశంకర్ భూపాలపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లోని నిర్దేశిత గ్రామాల్లో చట్టాలు, జీఓలు, ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘనలను ఈ బృందం సవివరంగా పరిశీలిస్తుంది. ఒకవేళ అక్రమాలు జరిగినట్లు తేలితే, అందుకు బాధ్యులైన అధికారుల నుండి రాజకీయ నాయకుల వరకు అందరి జవాబుదారీతనాన్ని ఖరారు చేసి తగిన చట్టపరమైన చర్యలను సిఫార్సు చేస్తుంది. ఈ విచారణకు సంబంధించి అన్ని రకాల భూ రికార్డులను వెంటనే సమర్పించాలని సంబంధిత జిల్లాల కలెక్టర్లు, సీసీఎల్ఏ, రిజిస్ట్రేషన్ శాఖలను ప్రభుత్వం ఇప్పటికే ఆదేశించింది.గత ప్రభుత్వంలో అత్యంత కీలక పదవుల్లో కొనసాగిన అగ్రనేతలు, వారి బంధువులు, అనుచరులతో ముడిపడి ఉన్న భూములే లక్ష్యంగా చేసుకుని ఈ విచారణ సాగుతుండటం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. ఈ ఎంక్వైరీ కమిటీ పరిణామాలు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాబోయే రోజుల్లో తీవ్ర రాజకీయ యుద్ధానికి దారితీసే సూత్రాలు కనిపిస్తున్నాయి. కమిటీ ఇచ్చే నివేదికల ఆధారంగా ప్రభుత్వం తీసుకోబోయే తదుపరి చర్యలు రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత కీలకంగా మారనున్నాయి.

22 ఏపై బ్యాక్ స్టెప్...



హైదరాబాద్, : తెలంగాణలో 22ం నిషేధిత భూముల వ్యవహారం ఇప్పుడు కేవలం రెవెన్యూ సమస్యగా కాకుండా.. రాజకీయంగా కూడా హాట్‌టాపిక్‌గా మారింది. సొంత భూములు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్లు జరగక ఇబ్బందులు పడుతున్న బాధితుల ఆవేదనకు తోడు.. బీఆర్ఎస్, బీజేపీ సహా ప్రతిపక్షాల ఆందోళనలు, అసెంబ్లీలో రగడ, ప్రభుత్వంపై వచ్చిన ప్రశ్నలు ఈ వ్యవహారాన్ని మరింత వేడెక్కించాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం చర్చకు దారితీస్తోంది. ఇంతకాలం కఠినంగా ఉన్న ప్రభుత్వం.. ఇప్పుడు ఎందుకు సడలింపులు ప్రకటించింది? ప్రజా, రాజకీయ ఒత్తిడి పెరగడంతోనే వెనక్కి తగ్గిందా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. 22ం జాబితాలో ఉన్న భూముల విషయంలో రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో పెద్ద సంఖ్యలో ఆస్తి యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గత కొంతకాలంగా చర్చనీయాంశంగా ఉంది. ముఖ్యంగా ఇప్పటికే ప్రభుత్వ అనుమతులతో లేఅవుట్లు వేసుకుని ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి కూడా రిజిస్ట్రేషన్ సమస్యలు ఎదురయ్యాయి.ఈ సమస్యపై అసెంబ్లీలో చర్చ జరిగిన సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి 22ం సమస్యకు పరిష్కారం చూపేందుకు 12 అంశాలతో కూడిన కార్యాచరణ ప్రణాళికను ప్రకటించారు. అనుమతులు ఉన్న లేఅవుట్లలో పెండింగ్ రిజిస్ట్రేషన్లను పరిశీలించి నిర్దిష్ట సమయంలో పరిష్కరించే విధానాన్ని తీసుకొస్తామని చెప్పారు. అంటే.. ఇంతకాలం 22ం జాబితాలో ఉందనే కారణంతో నిలిచిపోయిన ప్రతి ఆస్తిని ఒకే గాటన చూడకుండా, అనుమతులు ఉన్న లేఅవుట్లను ప్రత్యేకంగా పరిశీలించే దిశగా ప్రభుత్వం అడుగులు వేసినట్టయింది.ఈ అంశాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం మోద రాజకీయంగా పెద్ద ఎత్తున ప్రయోగించింది. 22ం జాబితాలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నేతలు జ్యుడీషియల్ విచారణ, వైట్‌పేపర్, నిషేధిత భూముల పూర్తి వివరాలను బహిరంగపరచాలని డిమాండ్ చేశారు. 22ం బాధితులతో కేటీఆర్ సమావేశమై ప్రభుత్వం భూ నిషేధిత జాబితాను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. ఇవి బీఆర్ఎస్ చేసిన ఆరోపణలు మాత్రమేనని, వాటిపై ప్రభుత్వం భిన్నమైన వివరణ ఇచ్చిందని గమనించాలి.అదే సమయంలో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా 22ం అంశాన్ని ప్రతిపక్షాలు ప్రధాన అస్త్రంగా తీసుకున్నాయి. బీజేపీ ఎమ్మెల్యేలు కూడా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీలో నిరసన తెలిపారు.ఇది కేవలం అసెంబ్లీ గోడల మధ్యే ఆగలేదు. 22ం జాబితాలో తమ భూములు చిక్కుకోవడంతో రిజిస్ట్రేషన్లు జరగక ఇబ్బందులు పడుతున్న బాధితుల సమస్య కూడా బలంగా ముందుకొచ్చింది. ఒకవైపు ప్రతిపక్షాల విమర్శలు.. మరోవైపు భూముల యజమానుల ఆందోళనలు.. ఇంకోవైపు అసెంబ్లీలో వరుసగా చర్చలు జరగడంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగిన వాతావరణం కనిపించింది. ఇదే సమయంలో బీఆర్ఎస్ నిరసనలకు సంబంధించిన పరిణామాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వంతో ఆ పార్టీ మధ్య రాజకీయ ఘర్షణను మరింత తీవ్రతరం చేశాయి.ప్రభుత్వం మాత్రం దీనిని వెనక్కి తగ్గడంగా కాకుండా.. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే ప్రక్రియగా వివరిస్తోంది. 22ం వ్యవహారం అనేక రకాల భూములు, పాత రికార్డులు, కోర్టు వివాదాలు, ప్రభుత్వ భూములు, ప్రైవేట్ పట్టా భూములు, లేఅవుట్లు వంటి అంశాలతో ముడిపడి ఉందని ప్రభుత్వం చెబుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి కూడా కొన్ని సందర్భాల్లో మొత్తం సర్వే నంబర్‌ను నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల ప్రైవేట్ భూముల యజమానులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అసెంబ్లీలో వివరించారు.కానీ రాజకీయంగా చూస్తే మాత్రం మరో కథ వినిపిస్తోంది. బాధితుల నుంచి పెరుగుతున్న ఒత్తిడి.. బీఆర్ఎస్, బీజేపీ వంటి ప్రతిపక్షాల ఆందోళనలు.. అసెంబ్లీలో నిరంతర ప్రశ్నలు.. 22ం అంశంపై ప్రజల్లో పెరిగిన అసంతృప్తి నేపథ్యంలో ప్రభుత్వం పరిష్కార మార్గాన్ని వేగవంతం చేసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వం ఒక సమస్యను పరిష్కరించేందుకు కొత్త విధానం ప్రకటించిందా? లేక సమస్య తీవ్రత రాజకీయంగా పెరగడంతో నష్టనివారణ చర్యలకు దిగిందా? అనేది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.ప్రభుత్వం చెప్పే లెక్కల ప్రకారం 22ం జాబితాలోని మొత్తం భూములన్నీ ప్రైవేట్ భూములు కావు. అటవీ, ప్రభుత్వ, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్, వివాదాస్పద భూములు కూడా అందులో ఉన్నాయి. ప్రస్తుతం తీవ్రంగా చర్చకు వస్తున్నది ప్రైవేట్ పట్టా భూములకు సంబంధించిన సమస్య అని ప్రభుత్వం చెబుతోంది.అందుకే 22ం జాబితాలో ఉన్న ప్రతి భూమికి రిజిస్ట్రేషన్ అనుమతి వచ్చేసిందని భావించడం కంటే.. చట్టబద్ధమైన ప్రభుత్వ అనుమతులు ఉన్న లేఅవుట్లు, వాస్తవంగా ప్రైవేట్ యాజమాన్యంలో ఉన్న భూములు, వివాదాస్పద భూములను వేరు చేసి పరిష్కరించే ప్రక్రియ మొదలైందని చూడటం కీలకం.బాధితులు తమ భూములపై హక్కు, రిజిస్ట్రేషన్ కోరుతున్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయి. ప్రభుత్వం మాత్రం పాత రికార్డులు, గత ప్రభుత్వాల నిర్ణయాలు, అధికారుల స్థాయిలో జరిగిన తప్పిదాలను ప్రస్తావిస్తూ పరిష్కార చర్యలను ప్రకటిస్తోంది.అయితే ఒక విషయం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. 22ం సమస్యను ఇకపై పక్కన పెట్టే పరిస్థితి ప్రభుత్వానికి లేదు. సమస్యపై రాజకీయ వేడి పెరగడంతో పాటు ప్రజల నుంచి వచ్చిన ఒత్తిడి కూడా దీనిని ప్రభుత్వ అజెండాలో ముందుకు తెచ్చింది. ఊఓఆం, ఉఊఓఅ, ఆఅఖ వంటి సంస్థల ఆమోదం ఉన్న లేఅవుట్ల పెండింగ్ రిజిస్ట్రేషన్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రకటించిన చర్యలు అందులో భాగంగానే చూడవచ్చు.అందుకే ఇప్పుడు తెలంగాణలో వినిపిస్తున్న ప్రశ్న ఒక్కటే "22ంపై మొదట ఇంత కఠినంగా వ్యవహరించి.. చివరికి సడలింపులు ఎందుకు ఇవ్వాల్సి వచ్చింది? ప్రజా ఆగ్రహం, ప్రతిపక్షాల పోరాటం, బాధితుల ఒత్తిడే ప్రభుత్వాన్ని ఈ నిర్ణయం వైపు నెట్టాయా?"దీనికి సమాధానం మాత్రం రాబోయే రోజుల్లో కొత్త మార్గదర్శకాలు, వాస్తవంగా ఎన్ని రిజిస్ట్రేషన్లు క్లియర్ అవుతున్నాయి, ఎంతమంది బాధితులకు ఉపశమనం లభిస్తోంది అన్నదానిపై ఆధారపడి ఉంటుంది.

ఎన్నికలకు సిద్ధమౌతున్న కమలం



హైదరాబాద్, : రాబోయే ఎమ్మెల్సీ, మున్సిపల్ ఎన్నికల పోరుకు బీజేపీ ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. రానున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు, 5 కీలక మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ సమాయత్తమవుతోంది. హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశం పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సమావేశానికి ఆయా మున్సిపల్ కార్పొరేషన్లు, ఎమ్మెల్సీ పరిధిలోని కీలక నేతలు హాజరై భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు.రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్న వేళ, అర్బన్ ఓటర్లతో పాటు విద్యావంతులు, యువత బీజేపీ వైపు మొగ్గు చూపేలా పక్కా కార్యాచరణను పార్టీ సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో రెండు గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల్లో పార్టీ క్యాడర్‌ను పూర్తిస్థాయిలో రంగంలోకి దించడం, క్షేత్రస్థాయిలో పార్టీ పట్టును మరింత బిగించడంపై విస్తృతంగా చర్చించారు. ఓటరు నమోదు ప్రక్రియ నుంచి పోలింగ్ బూత్ స్థాయి వరకు సమన్వయ లోపం లేకుండా ఒక పక్కా వ్యూహంతో ముందుకు సాగాలని రాంచందర్ రావు నాయకులకు దిశానిర్దేశం చేశారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ నాయకత్వం, కీలక నేతలకు బాధ్యతలు అప్పగించింది. వరంగల్- ఖమ్మం- నల్గొండ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎన్నికల బీజేపీ ఇన్‌ఛార్జ్‌గా ఎమ్మెల్సీ అంజిరెడ్డిని నియమించారు. హైదరాబాద్-మహబూబ్‌నగర్- రంగారెడ్డి పట్టభద్రుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా సీనియర్ నేత మల్క కొమురయ్య బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నియోజకవర్గాల్లో విద్యావంతులు, ఉద్యోగులు, నిరుద్యోగ యువత సమస్యలను ప్రధాన ఎజెండాగా తీసుకుని పోరాటాలు చేయాలని నిర్ణయించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయానికి ఓటర్ల నమోదు అత్యంత కీలకమైన అంశం. దీన్ని గుర్తించిన బీజేపీ అధిష్ఠానం, ఈ నెల 27న హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ ఓట్ల నమోదుపై రాష్ట్ర స్థాయి ప్రత్యేక వర్క్‌షాప్‌ను నిర్వహించనుంది. ఈ రాష్ట్ర స్థాయి సదస్సు ముగిసిన వెంటనే, సంబంధిత నియోజకవర్గాల పరిధిలో జిల్లాల వారీగా వర్క్‌షాప్‌లు నిర్వహించి, ప్రతి గ్రామం, వార్డు స్థాయిలో గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను ఉద్యమ రూపంలో చేపట్టాలని నిర్ణయించారు. కొత్తగా డిగ్రీ పూర్తి చేసిన యువతను, పట్టభద్రులను పెద్ద సంఖ్యలో ఓటర్లుగా చేర్పించడమే లక్ష్యంగా బూత్ స్థాయి కమిటీలకు టార్గెట్లు నిర్దేశించనున్నారు.మరోవైపు పట్టణ ప్రాంతాల్లో పార్టీకి ఉన్న బలమైన ఓటు బ్యాంకును మరింత పటిష్టం చేసుకునే దిశగా 5 మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల కోసం ప్రత్యేక ఇన్‌ఛార్జ్‌లను బీజేపీ నియమించింది. ఈ 5 కార్పొరేషన్ల పరిధిలో పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక కమిటీలు దృష్టి సారించనున్నాయి. వార్డు, డివిజన్, బూత్ స్థాయి కమిటీల పునర్వ్యవస్థీకరణ, స్థానిక ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టడం, ప్రజలతో నిరంతరం మమేకమయ్యేలా కార్యక్రమాలు రూపొందించడం ఈ కమిటీల ప్రధాన బాధ్యత.రాష్ట్ర నాయకత్వం నుంచి కింది స్థాయి కార్యకర్త వరకు పూర్తి సమన్వయంతో కదం తొక్కితేనే ఆశించిన ఫలితాలు సాధించగలమని సమావేశంలో స్పష్టం చేశారు. ఎన్నికల సమయానికి కాకుండా, ముందుగానే ఇన్‌ఛార్జ్‌లను రంగంలోకి దించడం, వర్క్‌షాప్‌ల ద్వారా శ్రేణులకు దిశానిర్దేశం చేయడం చూస్తుంటే.. అటు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకోవడంతో పాటు ఇటు 5 కార్పొరేషన్లలో బలమైన శక్తిగా ఎదిగేందుకు బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతోందని స్పష్టమవుతోంది.

సంక్షోభంలో విద్యుత్ రంగం



హైదరాబాద్, : తెలంగాణలో విద్యుత్ రంగం మరోమారు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. రాష్ట్రంలోని కీలకమైన థర్మల్ పవర్ స్టేషన్లలో తలెత్తిన బొగ్గు కొరత, జల విద్యుత్ ఉత్పత్తిలో మందగమనం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పెను సవాల్‌గా మారుతున్నాయి. ఎన్నికల హామీల అమలుతో పాటు పారిశ్రామిక, వ్యవసాయ, గృహ అవసరాలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయాల్సిన తరుణంలో ఈ పవర్ క్రైసిస్ సర్కార్‌కు తీవ్ర తలనొప్పిగా మారుతోంది.రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోంది. మొత్తం 4వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్లాంట్‌లో బొగ్గు నిల్వలు లేకపోవడంతో కేవలం 800 మెగావాట్ల విద్యుత్ మాత్రమే ఉత్పత్తి అవుతోంది. దీనికి తోడు నాణ్యత లేని బొగ్గును వాడవలసి రావడం వల్ల ప్లాంట్‌లోని రెండు యూనిట్లలో తీవ్ర సాంకేతిక లోపాలు తలెత్తి విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ నిబంధనల ప్రకారం.. ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ ఉత్పత్తి జరగాలంటే థర్మల్ ప్రాజెక్ట్‌లలో కనీసం 21 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండాలి. అయితే, యాదాద్రి ప్లాంట్‌లో ప్రస్తుతమున్న నిల్వలు కేవలం మూడు నుంచి నాలుగు రోజులకు మాత్రమే సరిపోతాయని అధికారిక వర్గాలు చెప్తున్నాయి. దీన్ని బట్టి పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వ విధానాలపై ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. సింగరేణి కాలరీస్ వద్ద తగినంత బొగ్గు నిల్వలు, బ్లాకులు అందుబాటులో లేకపోయినప్పటికీ, కేవలం జీ9 గ్రేడ్ బొగ్గును మాత్రమే వినియోగించే టెక్నాలజీతో యాదాద్రి ప్లాంట్‌ను ఎందుకు నిర్మించారని ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం తీసుకున్న ఈ నిర్ణయాల వల్లే రవాణా భారం పెరిగి, నేడు బొగ్గు కొరత ఏర్పడిందని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు.మహానది కోల్ కీలిమిటెడ్, కోల్ ఇండియా నుంచి అదనంగా 5 మిలియన్ టన్నుల బొగ్గును కేటాయించాల్సిందిగా ఆగస్టు నెలలోనే టీజీ జెన్కో కేంద్ర ప్రభుత్వానికి, కోల్ ఇండియాకు లేఖ రాసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదని అధికారులు వెల్లడించారు. తగినంత బొగ్గును సమకూర్చుకోకపోతే మిగతా ప్రాజెక్టులు కూడా ఇదే దుస్థితిని ఎదుర్కొనే ప్రమాదముంది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలిసి తక్షణమే బొగ్గును కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. దసరా పండుగ నాటికి యాదాద్రి ప్లాంట్‌లో పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించాలని స్పష్టం చేశారుమరోవైపు ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనేందుకు రేవంత్ సర్కార్ దేశంలోని వివిధ బొగ్గు సరఫరా సంస్థలతో ముమ్మర చర్చలు జరుపుతోంది. ఏది ఏమైనప్పటికీ ఈ విద్యుత్ సంక్షోభాన్ని సమర్థవంతంగా అధిగమించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ఎలాంటి శాశ్వత చర్యలు తీసుకుంటుందనేది ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారింది.

గులాబీ వ్యూహంతోనే కాంగ్రెస్...



హైదరాబాద్, : తెలంగాణలో మరోసారి హైవోల్టేజ్ రాజకీయం నడుస్తోంది. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీని వ్యూహాత్మకంగా దెబ్బతీసేందుకు, ఆ పార్టీ అగ్రనేతలను వారి సొంత గడ్డపైనే కట్టడి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి పక్కా స్కెచ్ వేశారు. ఒకప్పుడు కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ ఇదే తరహా వ్యూహం అమలు చేసింది. ఇప్పుడు అదే వ్యూహాన్నే గులాబీ పార్టీపై అమలు చేసేందుకు సీఎం రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలపై సీఎం రేవంత్ ప్రత్యేకంగా కన్నేశారు.ఈ వ్యూహంలో భాగంగా ప్రతిపక్ష ముఖ్య నేతలను ఉక్కిరిబిక్కిరి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ వరుస బహిరంగ సభలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మొదట బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలో ఈనెల 30న సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఆ తర్వాత వచ్చేనెల రెండో వారంలో హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేటలోనూ భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు సర్వం సిద్ధమవుతోంది.ఈ రెండు నియోజకవర్గాల తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ టార్గెట్‌గా రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నారు. కేసీఆర్ అసైన్డ్ భూముల లెక్కలు, గత ప్రభుత్వ హయాంలోని భూ ఆక్రమణలపై స్పష్టమైన లెక్కలు తేలాక, గజ్వేల్‌లో బహిరంగ సభను నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ ప్లాన్ చేస్తోంది. ఈ మూడు నియోజకవర్గాల్లో ముందుగా స్థానిక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, ఆ తర్వాత పూర్తిస్థాయిలో రాజకీయ వ్యూహాన్ని అమలు చేయాలని సీఎం రేవంత్ భావిస్తున్నారు. కేవలం మాటల యుద్ధమే కాకుండా అభివృద్ధి పనులతో ప్రజల ముందుకు వెళ్లి, ఆపై ప్రత్యర్థులపై రాజకీయ దాడి పెంచాలనేది ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది.ఈ మూడు నియోజకవర్గాల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, బీఆర్ఎస్ అగ్రనేతలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు బలమైన కాంగ్రెస్ నేతలకు ఇక్కడ ప్రత్యేక బాధ్యతలు అప్పగించనున్నారు. అభివృద్ధి ఎజెండాతో మొదలై ఫైనల్‌గా పూర్తిస్థాయి రాజకీయ వ్యూహంతో ముగిసేలా ఈ ప్రణాళికను అమలు చేస్తున్నారు.

కంటైనర్ స్కూలు ను ప్రారంభించిన మంత్రి సీతక్క

ములుగు : ఏటూరునాగారం మండలం మామిడిగూడెం గ్రామంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ 15 లక్షల సి ఐ ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన కంటైనర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో మంత్రి సీతక్క ముఖాముఖిగా మాట్లాడి వారి చదువు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, షూస్ లను జిల్లా కలెక్టర్‌తో కలిసి మంత్రి సీతక్క పంపిణీ చేసి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా విద్యాశాఖాధికారి ఎ. సిద్ధార్థరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రఘు, ఉల్లాస్ సమన్వయకర్త కృష్ణబాబు, మండల విద్యాధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సంబంధిత శాఖల అధికారులు, ఇతరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బస్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి -జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్

ఆసిఫాబాద్ : ఆర్టీసీ విలీనం,కార్మిక హక్కులు ఎంప్లాయిస్ యూనియన్ తోనే సాధ్యమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు.శుక్రవారం రోజున ఆసిఫాబాద్ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్(ఎఐటియుసి) ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వలన ఆర్టీసీ నష్టాల్లోకి వెళ్లిందని అన్నారు,ఎన్నికల్లో ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించి,విలీనం చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాల్లో కార్మికులను మోసం చేసిందని అన్నారు,ఇప్పటికైనా ఆర్టీసీ కార్మికులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు,ఆర్టీసీ కార్మిక హక్కులు ఇఱ తోనే సాధ్యమని అన్నారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం,కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని,అధికారుల వేధింపులు తగ్గిస్తామని,పిఆర్సి డబ్బులు పెండింగ్లో ఉన్న ,అఆ డబ్బులు ఇప్పిస్తామని అన్నారు. బ్రెడ్ విన్నెర్స్ స్కీం కింద ఉద్యోగులను రెగ్యులర్ చేసిన ఘనత ఎంప్లాయిస్ యూనియన్ దే అని అన్నారు,డిపోలో కార్మికుల సమస్యలు పరిష్కారం చేసిన ఘనత ఇఱ దేనని,ఎన్నికలలో కార్మికులు బస్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుచున్నాము,2017,2021 ఖఖీఅ బకాయిలు ఉద్యోగులకు ఇప్పించిన ఘనత ఎంప్లాయిస్ యూనియన్ అని అన్నారు,అలాగే 2025 కు సంబంధించి మెరుగైన వేతన సవరణ చేస్తామని,గ్యారేజీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం.ఆర్టీసీ సంస్థ పరిరక్షణ కోసం ఆర్టీసీ కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరిస్తాం,డ్రైవర్, కండక్టర్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని,అఆఅ డబ్బులు ఇప్పిస్తామని,గ్యారేజీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం ఆర్టీసీ సంస్థ పరిరక్షణ కోసం ఆర్టీసీ కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరిస్తాం,కార్యక్రమంలో ఎంఎజఅ జిల్లా అధ్యక్షుడు టి. దివాక

జ్ఞానేష్ కుమార్ తొలగింపు..

ప్రజాస్వామ్య పరిరక్షణకు అత్యవసరం...

-కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు గిడుగు రుద్రరాజు డిమాండ్

-ఇండియా కూటమి అభిశంసన తీర్మానానికి పార్టీల మద్దతు కూడగడతామని స్పష్టం

విజయవాడ:- ఏకపక్షంగా ఎన్నికల సంఘాన్ని నియంతృత్వధోరణిలో శాసిస్తున్న ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్‌కుమార్‌ను తక్షణమే పదవి నుంచి తప్పించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు, ఏపీసీసీ మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జ్ఞానేష్ కుమార్ ఏకపక్షంగా తీసుకున్న పలు నిర్ణయాల పట్ల కేంద్ర ఎన్నికల సంఘంలోని మిగిలిన ఇరువురు కమిషనర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్లు వార్తా కథనాలు వస్తున్నాయన్నారు. ఈ నిర్ణయాలపై పునఃసమిక్షించాలని కేంద్రాన్ని కోరారు. గత 10 నెలల్లో 14 సార్లు ఇరువురు కేంద్ర ఎన్నికల కమిషనర్లు సంధు, జోషిలకు ఏమాత్రం సమాచారం ఇవ్వకుండా కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారని ఆ వార్తా కథనాల సారాంశం అని తెలిపారు. జ్ఞానేష్ కుమార్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యులతో కూడిన కేంద్ర ఎన్నికల సంఘాన్నివివాదాలు చుట్టుముట్టాయన్నారు. జ్ఞానేష్ కుమార్ పదవి నుంచి వైదొలగాలని ప్రతిపక్షాలన్నీ సమిష్టిగా డిమాండ్ చేస్తున్నాయని పేర్కొన్నారు. అదే బాటలో శుక్రవారంనాడు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిరసన ప్రదర్శనలు చేపట్టిందని తెలిపారు. "ఓటు చోరీ"కి పాల్పడిన కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ నాయకులందరూ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ నెల 29న మంగళవారం "కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ" కూడా సమావేశమై బృహత్తర కార్యాచరణ ఖరారు చేయనుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన శాశ్వత రాజ్యాంగబద్ధ సంస్థ, స్వయం ప్రతిపత్తి గల "కేంద్ర ఎన్నికల సంఘం" అధికార బిజేపికి సహకరించేలా వ్యవహరించడం సిగ్గు చేటు, దేశ ద్రోహం అని రుద్రరాజు వ్యాఖ్యానించారు. జ్ఞానేష్‌కుమార్‌కు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో "అభిశంసన తీర్మానం" ప్రవేశపెట్టాలని ప్రతిపక్ష "ఇండియా" కూటమి నిర్ణయం తీసుకుందని తెలిపారు. జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తప్పించే వరకు విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా జ్ఞానేష్ కుమార్ వ్యవహార శైలి, పనితీరు పట్ల ప్రతిపక్ష "ఇండియా" కూటమి అవిశ్వాసాన్ని ప్రకటించిందని రుద్రరాజు పేర్కొన్నారు. పెద్దఎత్తున సమిష్టి పోరాటం చేసి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యతలను ప్రతిపక్షాలు తీసుకుంటాయని వెల్లడించారు.

కొత్త పొలిటికల్ పార్టీకి స్పేస్ ఉందా



విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఏళ్ల తరబడి కీలక సూత్రధారిగా, వైసీపీకి ఆయువుపట్టులా వ్యవహరించిన విజయసాయిరెడ్డి ఇప్పుడు సొంతంగా పార్టీ పెట్టేందుకు రెడీ అయ్యారు. తాను సీఎంని అవుతా అంటే ఇంకా తేడాగా ఉంటుందని .. జెన్ జీని సీఎంను చేస్తానని వింత మాటలు చెబుతూ ప్రెస్మీట్ పెట్టారు. ఆయన తీరు చూసిన వారికి ఎవరికైనా రాజకీయ ఉత్సాహం గానీ, దూకుడు గానీ కనిపించడం లేదని అనిపిస్తుంది తీవ్రమైన అలసట, ముఖంలో నీరసం స్పష్టంగా కనిపిస్తోంది. ఏదో ఒత్తిడితో ఆయన రాజకీయ ప్రకటన చేస్తున్నట్లుగా కనిపిస్తోంది.విజయసాయిరెడ్డికి ఉన్న ఏకైక బలం ఆర్థిక వనరులు. రాజకీయాల్లో డబ్బు ఉంటే సరిపోదు, దానిని నమ్మివచ్చే నాయకులు, కేడర్ ఉండాలి అనేది ప్రాథమిక సూత్రం. విజయసాయిరెడ్డి వద్ద వనరులకు లోటు లేకపోయినా, కేవలం ఆయన పెట్టే ఖర్చులను చూసి , డిజిటల్ మీడియా ఫండింగ్‌ను ఆశించి వచ్చే అనుచరులు మాత్రమే ఆయన చుట్టూ చేరే అవకాశం ఉంది. ప్రజాదరణ, మాస్ ఇమేజ్ ఉన్న రాజకీయ నేతలెవరూ తమ భవిష్యత్తును ఆయన కొత్త పార్టీకి తాకట్టు పెట్టే సాహసం చేయరు. నియోజకవర్గాల్లో పట్టున్న నాయకులు కాకుండా, కేవలం నిధులు గుంజుకునే అవకాశం కోసమే వచ్చే ద్వితీయ శ్రేణి నేతలు, తాత్కాలిక అవకాశవాదులతో పార్టీ నడపడం ద్వారా ఆయనకు రాజకీయంగా ఒరిగేదేమీ ఉండదు. చివరికి మిగిలేది కేవలం ఖర్చు మాత్రమే.ఈ కొత్త ప్రయోగం వెనుక ఆయన అసలు కారణం ఏమిటన్న ప్రశ్న వస్తోంది. వైసీపీని వీడిన నాటి నుంచి జగన్ వైఖరిపై తీవ్ర అసంతృప్తి ఉన్నప్పటికీ, జగన్ పక్కన తనకు దక్కాల్సిన ప్రాధాన్యత , స్థానం మళ్లీ లభిస్తుందనే ఆశ ఆయనలో లోలోపల ఉందనే సంకేతాలు పదే పదే కనిపిస్తున్నాయి. నేరుగా వైఎస్సార్‌సీపీలోకి వెళ్లలేని పరిస్థితి ఉండటంతో, బయట ఒక మూడో ప్రత్యామ్నాయంగా లేదా ఒక రాజకీయ శక్తిగా తన ఉనికిని చాటుకోవడం ద్వారా.. జగన్ తన ప్రాధాన్యతను గుర్తించేలా చేయాలనే ఒక బార్గేనింగ్ స్ట్రాటజీ కూడా ఇందులో దాగి ఉండవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.మరోవైపు, పాత కేసుల నుంచి రక్షణ, రాజకీయ రంగంలో కొనసాగుతున్నామనే ఒక కవచాన్ని కాపాడుకోవడం లేదా ఇతర కేంద్ర పార్టీల ఒత్తిళ్లకు తలొగ్గడమూ ఈ కొత్త పార్టీ వెనుక కారణాలు కావచ్చు. అయితే, సొంతంగా ప్రజాకర్షణ లేని వ్యూహకర్తలు పార్టీలు పెట్టి జనం ముందుకు వెళ్లినప్పుడు ఎదురయ్యే ఆర్థిక, రాజకీయ పరాభవాలు చరిత్రలో చాలానే ఉన్నాయి. సాయిరెడ్డి వంటి సీనియర్ ఆడిటర్, వ్యూహకర్తకు ఈ విషయం తెలియంది కాదు. అయినప్పటికీ, ఆశయం కంటే ఒత్తిళ్లు, వ్యూహాల కంటే ఖర్చులే ఎక్కువగా ఉన్న ఈ కొత్త రాజకీయ ప్రయాణంలో విజయసాయిరెడ్డికి లభించే రాజకీయ మైలేజ్ అతిస్వల్పమే. పార్టీ నిర్మాణం, డిజిటల్ మీడియా నిర్వహణ పేరిట కోట్లాది రూపాయల ఖర్చు మినహా.. క్షేత్రస్థాయిలో ఓటు బ్యాంకు ఏమీ ఏర్పడదు.

అంబటి అడ్డంగా బుక్కైనట్టేనా

గుంటూరు, : లిక్కర్ స్కామ్‌లో ఈడీ నోటీసులు ఇస్తే 90 ఎంఎల్ డైలాగులు చెప్పిన అంబటి రాంబాబుకు అసలు నిజం తెలుసు. లిక్కర్ స్కామ్ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేయడంతో ఆయన గారికి అసలు భయం పట్టుకుంది. తొలుత ఈడీ నోటీసులే రాలేదని, తనకేమీ తెలియనట్లు అమాయకపు నటన ప్రదర్శించిన అంబటి.. తీరా విషయం ముదిరి పాకాన పడటంతో నాకేం భయం లేదు.. ఆరోగ్యం కుదుటపడ్డాక విచారణకు వెళ్తా అంటూ కొత్త కవరింగ్ కథనాలు మొదలుపెట్టారు. ఎందుకంటే ఆయన దందాపై పూర్తి సాక్ష్యాలు ఈడీ వద్ద ఉన్నాయి.అంబటి రాంబాబు ఎంత నాటకమాడినా మద్యం కుంభకోణంలో ఆయన పాత్రను దర్యాప్తు సంస్థలు పక్కా ఆధారాలతో పట్టుకున్నాయనేది బహిరంగ రహస్యంగా మారింది. అంబటి రాంబాబుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భారీ ఎత్తున సాగిన మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ఈడీ ఈ నోటీసులు జారీ చేసింది. మద్యం విధానంలో జరిగిన అవకతవకలు, నిధుల మళ్లింపు, మనీలాండరింగ్ కోణాల్లో దర్యాప్తును వేగవంతం చేసిన కేంద్ర దర్యాప్తు సంస్థ.. తమ ఎదుట విచారణకు హాజరుకావాల్సిందిగా ఆయనను ఆదేశించింది.ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం రవాణా, విక్రయాల ప్రక్రియలో అంబటి రాంబాబు పాత్రపై ఈడీ ప్రత్యేకంగా దృష్టి సారించింది. మద్యం అక్రమ రవాణాకు సంబంధించిన సబ్ కాంట్రాక్టులను నిబంధనలకు విరుద్ధంగా అంబటి బినామీ సంస్థలకు కట్టబెట్టారనే అభియోగాలు దర్యాప్తులో తెరపైకి వచ్చాయి. మద్యం సిండికేట్ల నుంచి ముడుపులు ఎలా మళ్లాయి, వాటి వెనుక ఉన్న బినామీ నెట్‌వర్క్, డొల్ల కంపెనీల ఆర్థిక లావాదేవీలపై అధికారులు లోతైన ఆధారాలు సేకరించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే పీఎంఎల్ఏ చట్టం కింద అంబటికి నోటీసులు జారీ చేసి సమగ్ర వివరణ కోరింది.ఈ నోటీసుల వ్యవహారాన్ని అంబటి దాచి పెట్టే ప్రయత్నం చేశారు. రెండు వారాలుగా అనారోగ్య కారణాలతో తాను హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నానని, ఈ క్రమంలోనే ఈడీ అధికారులు ఫోన్ చేసి ఈనెల 11నే నోటీసులు పంపినట్లు చెప్పారని ఆయన పేర్కొన్నారు. అయితే నోటీసులు చేతికి రాకపోవడం వల్లే విచారణకు రాలేకపోయానని, ఏ కేసులో నోటీసులు ఇచ్చారనేది పత్రాలు చూస్తే తప్ప స్పష్టత రాదని అధికారులకు తెలిపినట్లు సమాచారం. మరోవైపు, ఈవారంలోనే హైదరాబాద్ , విజయవాడలోని ఈడీ కార్యాలయంలో ఆయన విచారణకు హాజరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఏపీ లిక్కర్ స్కామ్‌పై ఓవైపు రాష్ట్ర సిట్ , మరోవైపు ఈడీ దర్యాప్తును ముమ్మరం చేస్తుండటంతో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఈ కేసులో పలువురు కీలక వ్యక్తులు, ప్రజాప్రతినిధులు



దర్యాప్తు సంస్థల విచారణను ఎదుర్కొంటున్నారు. కారుమూరి, ఆయన కుమారుడు జైలు పాలయ్యారు. అంబటి తనకేమీ సంబంధం లేదని బుకాయించే ప్రయత్నం చేసినా.. ఆధారాల్లేకుండా ఈడీ నోటీసులు ఇచ్చే అవకాశం ఉండదు.జగన్ హయాంలో ప్రభుత్వం అధికారంలోకి రాగానే తన బినామీలుగా ప్రచారంలో ఉన్న సుబ్బారెడ్డి, పురుషోత్తం అనే వ్యక్తులను రంగంలోకి దించిన అంబటి.. వారికి మద్యం సరఫరా, డిస్ట్రిబ్యూషన్ కాంట్రాక్టులు కట్టబెట్టారని విచారణలో తేలినట్లు సమాచారం. ఆ కాంట్రాక్టర్ల వద్ద నుంచి భారీ ఎత్తున కమిషన్లు, నిధులు దండుకున్న వైనంపై సిట్, ఈడీలకు సదరు బినామీలే స్వయంగా పూసగుచ్చినట్లు వివరాలు ఇచ్చేశారని, డబ్బులు ఎలా మార్చిడి జరిగాయో ఆధారాలతో సహా అప్పగించారని ప్రచారం జరుగుతోంది.అంబటి గారు అడ్డంగా దొరికిపోవడంతోనే ఇప్పుడు అసలైన వణుకు మొదలైంది. ఇప్పటికే నేతలు కారుమూరి నాగేశ్వరరావు లాంటి వారు జైలు బాట పట్టిన దృశ్యాలు కళ్లముందు కదులుతుండటంతో, ఎక్కడ ఈడీ అధికారులు తనను కూడా నేరుగా అదుపులోకి తీసుకుని రిమాండ్ కార్డ్ ఇస్తారోనని ఆయన భయాందోళనకు గురవుతున్నారు. సాధారణ పోలీసు కేసుల్లా కాకుండా, ఈడీ చట్టం కింద అరెస్ట్ అయితే అంత సులువుగా బెయిల్ రాదని, ఎంతటి వారికైనా కటకటాలు తప్పవని తెలిసి ఆయన నిద్రలేని రాత్రులు గడుపుతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.టివి ఛానళ్లలో ఎదుటివారిపై పంచ్‌లు వేస్తూ, వెటకారాలతో కాలక్షేపం చేసిన అంబటి రాంబాబుకు.. ఇప్పుడు తన సొంత బినామీలే ఇచ్చిన వాంగ్మూలాలు పెద్ద ఉచ్చుగా మారాయి. మైకుల ముందు నాకేం భయం లేదు అని ఎంత గంభీరంగా నటించినా, లోలోపల మాత్రం ఈడీ అరెస్ట్ వారెంట్ ఎప్పుడు తలుపు తడుతుందోనని బెదిరిపోతున్నారనేది స్పష్టమవుతోంది. గతంలో నడిపిన లీలలు ఒక్కొక్కటిగా బయటపడుతుంటే, ఈడీ విచారణ నుంచి తప్పించుకోవడానికి ఆరోగ్యం సాకుగా చూపే కవరింగ్ డ్రామాలు ఇకపై చెల్లకపోవచ్చు.

కూటమి లోపాలే...వైసీపీకి వరాలా..!



విజయవాడ, : ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికలు అధికార కూటమి పక్షాలైన తెలుగుదేశం, జనసేన, బీజేపీలకు పెద్ద సవాలుగా మారతాయని ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ అంచనా వేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో 175 స్థానాల పరిధిలో సీట్ల సర్దుబాటు ఒక ఎత్తయితే.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉండే వేలాది వార్డులు, పంచాయతీలు, జడ్పీటీసీ స్థానాల్లో స్థానిక నాయకుల ఆశలను సమన్వయం చేయడం అసాధ్యమని జగన్మోహన్ రెడ్డి భావించారు. ప్రతి గ్రామంలోనూ, వార్డులోనూ మూడు పార్టీల నుంచి ఆశావహులు పోటీపడటం వల్ల కూటమిలో అంతర్గత కుమ్ములాటలు వచ్చి, తమకు రాజకీయంగా పెద్దపీట దక్కుతుందని వైఎస్ఆర్‌సీపీ ఆశించింది. అయితే, ఈ ప్రతిపక్ష వ్యూహాన్ని కూటమి అగ్రనాయకత్వం ముందే పసిగట్టి చురుగ్గా అడుగులు వేస్తోంది.గ్రామ స్థాయి నుంచి అసంతృప్తులు రేగకుండా కూటమి పెద్దలు పవర్ షేరింగ్, కో-ఆర్డినేషన్ సూత్రాన్ని అమల్లోకి తెచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించిన 80:15:5 ఫార్ములాను లేదా స్థానిక బలాబలాల ఆధారంగా సీట్ల పెంపకాన్ని స్పష్టమైన రూట్ మ్యాప్‌తో పరిష్కరించాలని నిర్ణయించారు. పంచాయతీ లేదా వార్డు స్థాయిలో ఏ పార్టీకి బలం ఉంటే అక్కడ ఆ పార్టీ అభ్యర్థికి మిగిలిన రెండు పార్టీలు మద్దతు తెలిపేలా సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, బీజేపీ అధిష్ఠానం నిరంతరం సమాచార మార్పిడి చేసుకుంటూ, క్షేత్రస్థాయి సమన్వయం దెబ్బతినకుండా ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నారు.వైఎస్ఆర్‌సీపీ వ్యూహం వెనుక మరో బలమైన కారణం ఉంది. సాధారణంగా స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీలో టికెట్లు దక్కని ఆశావహులు తిరుగుబాటు చేయడం సహజం. ఈసారి కూటమిలో మూడు పార్టీలు ఉన్నందున ఆ తిరుగుబాటు ముమ్మరమై, ఓట్లు చీలిపోయి తమకు కలిసివస్తుందని జగన్ వర్గం భావించింది. కానీ, కూటమి నాయకత్వం తిరుగుబాటు అభ్యర్థులకు నామినేటెడ్ పదవులు, సొసైటీ బోర్డులు, స్థానిక కమిటీలలో అవకాశాలు కల్పిస్తామని ముందస్తు భరోసా ఇస్తోంది. దీంతో టికెట్ దక్కని నాయకులు కూడా పార్టీ గీత దాటకుండా సర్దుకుపోయేలా కార్యాచరణ సిద్ధమైంది. వైఎస్ఆర్‌సీపీ ఇప్పటివరకు వైఫల్యాలను ఎండగడుతూ కూటమిపై వ్యతిరేకత పెరిగిందని ప్రచారం చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పార్టీకి గట్టి అభ్యర్థులను నిలబెట్టడమే పెద్ద సవాలుగా మారింది. 2024 ఎన్నికల ఓటమి తర్వాత గ్రామ స్థాయిలో క్యాడర్ తీవ్ర నిరాశలో ఉంది. ఈ బలహీనతను కప్పిపుచ్చుకోవడానికి కూటమిలో చీలికలు వస్తాయని జగన్ ఆశించినా, కూటమి నాయకత్వం మాత్రం ఒకే వేదికపైకి వచ్చి ఐక్యతా రాగం వినిపిస్తోంది. స్థానిక పోరులో కూడా ఏకీకృత ప్రచారం నిర్వహించేందుకు రోడ్‌మ్యాప్ తయారు చేసేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి కూలిపోతుందన్న ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ ఆశలపై కూటమి పెద్దలు పక్కా వ్యూహంతో నీళ్లు చల్లారు. క్షేత్రస్థాయి సమీకరణాలను ముందే బేరీజు వేసుకుంటూ, ఆశావహులను బుజ్జగిస్తూ, పవర్ షేరింగ్ నెరవేరుస్తూ ముందుకు సాగుతుండటంతో వైఎస్ఆర్‌సీపీ ఆశించిన కూటమి కుమ్ములాటల అడ్వాంటేజ్ దక్కేలా కనిపించడం లేదు. ఈ ఎన్నికల్లో విజయం సాధించి తమ పొత్తు బంధం కేవలం ఎన్నికలకే పరిమితం కాదని నిరూపించడానికి కూటమి పక్షాలు సిద్ధమవుతున్నాయి.

ఏపీలో వడివడిగా మెట్రో అడుగులు

విజయవాడ, : దేశంలోని చాలా నగరాలల్లో మెట్రో రైలు సేవలు అందుబాటులోకి వచ్చాయి. మెట్రో సేవలు కలిగిన రాష్ట్రాల జాబితాలోకి త్వరలో ఏపీ కూడా చేరబోతోంది. ఇతర రాష్ట్రాల్లో కేవలం ఒక ఒకటి, అరా నగరాల్లోనే మెట్రో సేవలు కొనసాగుతుంటే.. ఏపీలో ఏకంగా రెండు నగరాల్లో మెట్రో సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ మేరకు ఏపీలోని విజయవాడ, విశాఖపట్నంలలో మెట్రో రైలు ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్ లకు కేంద్రం ఆమోద ముద్ర పడే దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఈ రెండు ప్రాజెక్టులకు సంబంధించిన ఆర్థిక మదింపును కేంద్రం ప్రారంభించింది. అంటే?ఈ ప్రాజెక్టులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టేనని చెప్పవచ్చు. తెలుగు నేల విభజన తర్వాత విభజిత ఏపీలో తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన టీడీపీ? 2015లోనే విజయవాడతో పాటుగా విశాఖలో మెట్రో సేవల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. ఈ ప్రతిపాదనలపై నాడు ఓ మోస్తరు అడుగులు పడినా? 2019లో టీడీపీ ఓడిపోవడం, వైసీపీ అధికారంలోకి రావడంతో ఆ ప్రాజెక్టులు కాస్తా అటకెక్కేశాయి. అయితే 2024 ఎన్నికల్లో జనసేన, బీజేపీలతో కలిసిన టీడీపీ? తిరిగి అధికారం చేజిక్కించుకుంది. అంతేకాకుండా అటు కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు, ఇటు ఏపీలో టీడీపీ నేతృత్వంలోని కూటమి సర్కారు కొలువు దీరడంతో? సీఎం నారా చంద్రబాబునాయుడు మరోమారు మెట్రో ప్రాజుక్టుల బూజు దులిపారు.విజయవాడ, విశాఖల మెట్రో రైలు ప్రాజెక్టులకు సంబంధించి డీపీఆర్ లను రూపొందించిన కూటమి సర్కారు.. వాటిని కేంద్రం పరిశీలనకు పంపింది. ఈ ప్రతిపాదనలపై దృష్టి సారించిన కేంద్రం? ఇటీవలే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక మదింపును ప్రారంభించింది. ఈ ప్రక్రియ పూర్తి కాగానే? ఈ రెండు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోద ముద్ర పడనుంది. ఆ వెంటనే విజయవాడ, విశాఖల్లో మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ కూడా ప్రారంభం కానుంది. వెరసి అతి త్వరలోనే ఈ రెండు నగరాల్లో మెట్రో రైలు సేవలు అందుబాటులోకి రానున్నాయన్న మాట. రెండు నగరాల్లో మొత్తంగా 84.63 కిలో మీటర్ల మేర మెట్రో రైలు సేవలు అందుబాటులోకి వస్తాయి.ఇక విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు విషయానికి వస్తే..పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం,



పెనమలూరు దారా తొలి దశ మెట్రో రైలు సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు బందరు రోడ్డు, ఏలూ రోడ్డు, గన్నవరం, పెనమలూరుల్లో భూసేకరణకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. నగరంలో 38.40 కిలో మీటర్ల మేర ఏర్పాటు కానున్న మెట్రో ప్రాజెక్టుకు రూ.10,118 కోట్ల నిధులు అవసరం కానున్నాయి. బస్టాండ్ నుంచి గన్నవరం, పెనమలూరుల వరకు రెండు మార్గాల్లో మెట్రో ఏర్పాటు కానుంది. విశాఖ మెట్రో విషయానికి వస్తే? నగరంలో మూడు మార్గాల్లో 46.22 కిలో మీటర్ల మేర మెట్రో రైలు ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. డబుల్ డెక్కర్ మోడ్ లో ఈ వ్యవస్థ ఏర్పాటు కానుంది. మూడు మార్గాల్లో కలిపి 43 మెట్రో స్టేషన్లు ఉంటాయి. ఇందుకోసం రూ.11,498 కోట్ల నిధులు అవసరం కానున్నట్లుగా డీపీఆర్ లో పేర్కొన్నారు. ఇక ఈ మెట్రో స్టీల్ ప్లాంట్, గాజువాక, ఎన్ఏడీ, తాటిచెట్లపాలెం, గురుద్వారా, మద్దిలపాలెం, హనుమంతువాకల్లో ఇంటిగ్రేటెడ్ మెట్రో స్టేషన్లు ఏర్పాటు కానుండగా? కొమ్మాది వరకూ మెట్రో ఏర్పాటు కానుంది. రెండు ప్రాజెక్టులకు కలిపి మొత్తంగా రూ.21,616 కోట్ల మేర నిధులు అవసరం కానున్నాయి. ఈ నిధుల్లో రాష్ట్రం వాటా 20 శాతం కాగా?కేంద్రం కూడా తన వంతుగా మరో 20 శాతం నిధులను అందించనుంది. ఇక మిగిలిన 60 శాతం నిధులను ఆయా ఆర్థిక సంస్థల నుంచి రుణం రూపేణా సేకరించే దిశగా డీపీఆర్ రెడీ అయ్యింది. ఏపీలో కొనసాగుతున్న పారిశ్రామిక ప్రగతి, అమరావతి అభివృద్దిలను పరిశీలిస్తున్న పలు ప్రైవేట్ అంతర్జాతీయ సంస్థలు మెట్రో ప్రాజెక్టులో నిధులు వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నాయి. వెరసి త్వరలోనే ఏపీలో రెండు ప్రాజెక్టులు ఒకేసారి పట్టాలెక్కనున్నాయని చెప్పవచ్చు.

కొత్త మిత్రుల కోసం జగన్ వ్యూహాలు

విజయవాడ, : 2024 ఎన్నికల ఓటమి తర్వాత ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యంత క్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గతంలో లాగా ఒంటరి పోరాటం చేయడానికి ఇప్పుడు వెనుకడుగు వేస్తున్నారు. కూటమి భుత్వం అత్యంత బలంగా ఉండటం, క్షేత్రస్థాయిలో వైసీపీ కేడర్ చెల్లాచెదురు కావడం, వరుస కేసులు, అరెస్టులతో .. జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ప్రత్యక్షంగా , పరోక్షంగా అదనపు బలాల కోసం ఆరాటపడుతున్నారు. తాము ఎవరితోనైనా కలిసి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని వైసీపీ ముఖ్య నేత సజ్జల రామకృష్ణారెడ్డి పదే పదే సంకేతాలు వంపుతున్నా.. అటువైపు నుండి సానుకూల స్పందన కరువైంది.జగన్మోహన్ రెడ్డి రాజకీయ వ్యూహాలు ఎప్పుడూ భిన్నంగా ఉంటాయి. ప్రస్తుతం ఆయన పరోక్ష రాజకీయంపైనే ఎక్కువ నమ్మకం పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. సోషల్ మీడియాలో వ్యవస్థలను, కూటమి నేతలను టార్గెట్ చేయడానికి జోసఫ్ రావణ్ వంటి వారిని భారీ బడ్జెట్‌తో రెడీ చేసుకుని, షాడో పాలిటిక్స్ నడుపుతున్నారు. కానీ, ప్రత్యక్షంగా తన ఓటు బ్యాంకుకు అదనపు ఓటు బ్యాంకును జోడించగల బలమైన పార్టీలను మాత్రం ఆయన దరిచేర్చుకోలేకపోతున్నారు. మరోవైపు జడ శ్రవణ్ కుమార్ వంటి నేతలు, దళిత ఓటు బ్యాంకును టార్గెట్ చేస్తూ జగన్ రాజకీయాలలోని లోపాలను ఎండగడుతున్నారు. ఇది వైసీపీకి కోలుకోలేని దెబ్బగా పరిణమించే అవకాశం ఉంది.ప్రస్తుత రాజకీయ సమీకరణాలలో జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీతో కలిసే అవకాశం ఏమాత్రం లేదు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ఉనికి నామమాత్రంగానే ఉన్నా, జాతీయ స్థాయిలో ఆ పార్టీతో వైసీపీ బంధం కుదరదు. పైగా, రాష్ట్రంలో పిసిసి అధ్యక్షురాలిగా ఉన్న తన సోదరి వైఎస్ షర్మిల తో ఉన్న తీవ్రమైన ఆస్తుల వివాదం, రాజకీయ వైరం కారణంగా జగన్ కాంగ్రెస్‌తో వెళ్లాలనుకున్నా వెళ్లలేరు. ఇక మిగిలిన ప్రధాన పార్టీలన్నీ కూటమిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో, కనీసం



కమ్యూనిస్టు పార్టీలైనా వైసీపీతో కలిసి వస్తాయని జగన్ ఆశిస్తున్నారు. ఇందుకోసం లెఫ్ట్ పార్టీల నేతలతో వైసీపీ రాయబారాలు నడుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.కనీసం లెఫ్ట్ పార్టీలైనా వైసీపీతో కలిసి నడుస్తాయా? అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న. కమ్యూనిస్టు పార్టీలు సిద్ధాంతపరంగా బీజేపీని తీవ్రంగా వ్యతిరేకిస్తాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పార్లమెంట్‌లో పదేళ్లపాటు పరోక్షంగా పూర్తి మద్దతు ఇచ్చిన వైసీపీతో కమ్యూనిస్టులు కలవడం అంత ఈజీ కాదు. పైగా, గత వైసీపీ హయాంలో అమరావతి రైతుల పోరాటం, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ, ఉద్యోగుల సమస్యలపై లెఫ్ట్ పార్టీలు వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాయి. ఇప్పుడు అకస్మాత్తుగా జగన్మోహన్ రెడ్డితో చేతులు కలిపితే.. ఆ పార్టీల విశ్వసనీయత దెబ్బతింటుందని కొందరు లెఫ్ట్ నేతలు భావిస్తున్నారు. కూటమి ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతను వాడుకోవడానికి సిద్ధాంతాలను పక్కనబెట్టి వైసీపీతో జతకడతారా? లేదా ఒంటరి గానే పోరాడతారా? అన్నది వేచి చూడాలి.నలుగురు మిత్రులు లేకుండా రాజకీయం చేయడం ఎంత కష్టమో జగన్మోహన్ రెడ్డికి ఇప్పుడు అర్థమవుతోంది. పరోక్ష వ్యూహాలు కొంతవరకు బజ్ క్రియేట్ చేయగలవు కానీ, ప్రత్యక్షంగా ఎన్నికలలో గెలవాలంటే బలమైన సామాజిక, రాజకీయ సమీకరణాలు అవసరం.

భారత్‌తో ఎఫ్.టి.ఏకు న్యూజిలాండ్ పార్లమెంట్ ఆమోదం

భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్.టి.ఏ) అమలుకు న్యూజిలాండ్ పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుకు అనుకూలంగా 93 ఓట్లు, వ్యతిరేకంగా 29 ఓట్లు వచ్చాయి. ప్రతిపక్ష లేబర్ పార్టీ కూడా బిల్లుకు మద్దతు ఇచ్చింది. ఒప్పందం అమల్లోకి వచ్చిన మొదటి రోజే భారత్‌కు న్యూజిలాండ్ చేసే ఎగుమతుల్లో 57 శాతం సుంకరహితంగా మారనున్నాయి. పూర్తిస్థాయిలో అమలైన తర్వాత న్యూజిలాండ్ ఎగుమతుల్లో సుమారు 95 శాతం వస్తువులపై సుంకాలు పూర్తిగా తొలగించడం లేదా గణనీయంగా తగ్గించడం జరుగుతుంది. న్యూజిలాండ్ వాణిజ్య మంత్రి టాడ్ మెక్‌క్లే మాట్లాడుతూ, ఈ ఒప్పందం తమ ఎగుమతిదారులకు కొత్త అవకాశాలను కల్పిస్తుందని తెలిపారు. ముఖ్యంగా కివీఫ్రూట్ పరిశ్రమ ఐదేళ్లలో సుమారు ?688.5 కోట్లు (సుమారు జిజివి125 మిలియన్ల) సుంకాలను ఆదా చేసుకోవచ్చని అంచనా వేశారు. ఇక న్యూజిలాండ్ నుంచి భారత్‌కు కివీఫ్రూట్, ఆహార ఉత్పత్తులు, ఫైబర్, టెక్నాలజీ, విద్య, పర్యాటకం, వృత్తిపరమైన సేవల ఎగుమతులకు ప్రయోజనం కలగనుంది. మరోవైపు, భారత్ నుంచి న్యూజిలాండ్‌కు వచ్చే అన్ని వస్తువులకు సుంకరహిత ప్రవేశం కల్పించనున్నారు. రాబోయే 15 ఏళ్లలో భారత్‌లో సుమారు ?1.68 లక్షల కోట్ల (20 బిలియన్ డాలర్ల) పెట్టుబడులు పెట్టేందుకు న్యూజిలాండ్ అంగీకరించినట్లు సమాచారం. ఇరు దేశాలు 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. జూన్ 2026తో ముగిసిన ఏడాదిలో భారత్–న్యూజిలాండ్ మధ్య మొత్తం వాణిజ్యం ?2,198 కోట్లు (జిజివి3.99 బిలియన్లు)గా నమోదైంది. ఇరు దేశాల ఆమోద ప్రక్రియలు పూర్తయిన తర్వాత ఎఫ్.టి.ఏ అధికారికంగా అమల్లోకి రానుంది



ముడిచమురు ధరలకు మళ్లీ రెక్కలు...!



అమెరికా యుద్ధోన్మాదంతో పశ్చిమాసియాలో రోజురోజుకూ ముదురుతున్న ఉద్రిక్తతలు అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలను మళ్లీ భగ్గుమనిపిస్తున్నాయి. సౌదీ అరేబియాలోని కీలకమైన ఇంధన మౌలిక సదుపాయాలపై జరిగిన వరుస దాడుల కారణంగా ఇంధన సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో మంగళవారం అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు ఒక శాతానికి పైగా ఎగబాకాయి. బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ బ్యారెల్‌కు 1.24 డాలర్లు పెరిగి 107 డాలర్లకు చేరుకోగా, యుఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యుటిఐ) క్రూడ్ బ్యారెల్‌కు 1.29 డాలర్లు బలపడి 102.65 డాలర్ల వద్ద నమోదయ్యింది. సౌదీ అరేబియాలోని ఖమిస్ ముషైత్ మిలటరీ ఎయిర్‌బేస్‌పై యెమెన్‌కు చెందిన ఇరాన్ మద్దతుగల హౌతి తిరుగుబాటుదారులు డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడటంతో పరిస్థితి మరింత తీవ్రరూపం దాల్చింది. ఈ దాడుల ప్రభావంతో సౌదీ చమురు ఎగుమతులకు అత్యంత కీలకమైన తూర్పు పశ్చిమ పైప్‌లైన్ మూతపడింది. హర్మూజ్ జలసంధి గుండా వెళ్లే నౌకా రవాణాకు ఆటంకం ఏర్పడినప్పుడు, ప్రత్యామ్నాయంగా ఈ పైప్‌లైన్ ద్వారానే సౌదీ రోజువారీగా సుమారు 4 మిలియన్ బ్యారెళ్ల చమురును రెడ్ సముద్రంలోని యాన్బు ఓడరేవుకు తరలిస్తోంది.

తాజా దాడుల కారణంగా ఈ సరఫరా మార్గం నిలిచిపోవడం మార్కెట్ వర్గాలను కలవరపెడుతోంది. ఈ భౌగోళిక రాజకీయ ఘర్షణలు ఇలాగే కొనసాగితే ముడిచమురు ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ గోల్డ్‌మన్ శాచ్స్ హెచ్చరించింది. పరిస్థితి ఇదే విధంగా ఉంటే ముడిచమురు ధర బ్యారెల్‌కు ఏకంగా 120 డాలర్లకు చేరుకోవచ్చని అంచనా వేసింది.

ఈ సరఫరా అంతరాయం మరో నెల రోజులు పొడిగితే బ్రెంట్ చమురు ధరపై అదనంగా మరో 7 నుంచి 8 డాలర్ల భారం పడుతుందని జెపి మోర్గాన్ పేర్కొంది. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో భారత్ వంటి ఇంధన దిగుమతి దేశాలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపే అవకాశముందని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తగ్గిన వాణిజ్య లోటు



భారత విదేశీ వాణిజ్యానికి సంబంధించి ఆగస్టులో కొంత ఊరట కనిపించింది. ఎగుమతులు వేగంగా పెరగడంతో సమీక్షించిన నెలలో వాణిజ్య లోటు 26.86 బిలియన్ డాలర్ల(సుమారు రూ. 2.57 లక్షల కోట్లు)కు తగ్గింది. ఇది గతేడాది ఆగస్టులోని 27.22 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 2.60 లక్షల కోట్లు) కంటే, ఈ జూలైలోని 31.98 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 3.06 లక్షల కోట్లు) కంటే తక్కువ కావడం గమనార్హం.

వాణిజ్య శాఖ మంగళవారం విడుదల చేసిన వివరాల ప్రకారం.. ఆగస్టులో ఎగుమతులు 26 శాతం పెరిగి 43.81 బిలియన్ డాలర్లకు (సుమారు రూ. 4.19 లక్షల కోట్లు) చేరగా, దిగుమతులు 14 శాతం వృద్ధితో 70.67 బిలియన్ డాలర్లుగా (సుమారు రూ. 6.77 లక్షల కోట్లు) నమోదయ్యాయి.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఐదు నెలల్లో (ఏప్రిల్–ఆగస్టు) భారత వస్తువుల ఎగుమతులు 18 శాతం పెరిగి 215.91 బిలియన్ డాలర్లకు (సుమారు రూ. 20.68 లక్షల కోట్లు) చేరగా, దిగుమతులు కూడా 18 శాతం పెరిగి 363 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 34.77 లక్షల కోట్లు)కు చేరుకున్నాయి.

దీనివల్ల ఈ ఐదు నెలల కాలంలో మొత్తం వాణిజ్య లోటు 147 బిలియన్ డాలర్లుగా (సుమారు రూ. 14.08 లక్షల కోట్లు) నమోదైంది. గతంలో అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి, అమెరికా విధించిన భారీ సుంకాల కారణంగా జీడీపీలో ఎగుమతుల వాటా తగ్గుతూ వచ్చినప్పటికీ, 2026–27 మొదటి త్రైమాసికంలో అది ఏకంగా 14 శాతానికి పెరిగింది. ఇది రికార్డు స్థాయి ఎగుమతులు నమోదైన 2022–23 నాటి రికార్డు స్థాయికి భారత్ తిరిగి చేరుకోవడాన్ని సూచిస్తోంది.

యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ ఛార్జీలు



దేశీయ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూపీఐ నిర్వహణను మరింత పటిష్టం చేసేందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) కీలక ప్రకటన చేసింది. అక్టోబర్ 15 నుండి ఎంపిక చేసిన 'పర్సన్-టు-మర్చంట్' (పీ2ఎం) లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధానాన్ని అమలు చేయనున్నట్టు వెల్లడించింది. కొత్త నిబంధనల ప్రకారం.. రూ. 2,000 కంటే ఎక్కువ విలువైన వ్యక్తులు చెల్లించే లావాదేవీలపై వ్యాపారులు 0.4 శాతం రుసుము చెల్లించాల్సి ఉంటుంది. అయితే సాధారణ వినియోగదారులకు, అలాగే ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి చేసే (పీ2పీ) చెల్లింపులకు ఎలాంటి ఛార్జీలు ఉండవు. ఈ నూతన ఛార్జీల లెక్కింపును పరిశీలిస్తే... రూ. 3,000 లావాదేవీపై రూ. 12, అలాగే రూ. 50,000 లావాదేవీపై రూ. 200 ఎండీఆర్ పడుతుంది. అయితే ఎంత పెద్ద మొత్తంలో చెల్లింపు చేసినప్పటికీ, ఛార్జీల గరిష్ట పరిమితిని రూ. 300కే పరిమితం చేశారు. ఉదాహరణకు, రూ. లక్ష లావాదేవీపై సాధారణంగా రూ. 400 పడాల్సి ఉన్నా, గరిష్ట పరిమితి వల్ల కేవలం రూ. 300 మాత్రమే వసూలు చేస్తారు. అయితే, కొన్ని కీలక రంగాలకు సంబంధించిన లావాదేవీలపై నిర్దిష్ట ఛార్జీలకు బదులుగా ఫ్లాట్ ఎండీఆర్ వర్తిస్తుంది. రైల్వేలు, టెలికాం, ఇన్సూరెన్స్, వ్యవసాయ ఉత్పాదక, పెట్రోల్ బంకుల వంటి కీలక రంగాలకు రాయితీ కల్పిస్తూ రూ. 2,000 దాటిన చెల్లింపులపై కేవలం రూ. 5 ఫ్లాట్ ఛార్జ్ అమలవుతుందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇక డీలర్లకు, స్టాక్ బ్రోకర్లు, మ్యూచువల్ ఫండ్స్ వంటి క్యాపిటల్ మార్కెట్ చెల్లింపులపై 0.02 శాతం (గరిష్టంగా రూ. 300) ఎండీఆర్ నిర్ణయించారు. ప్రభుత్వ పన్నులు, చలానాలు, యుటిలిటీ బిల్లులు, కొన్ని ప్రభుత్వ సేవలకు సంబంధించిన లావాదేవీలపై 2,000 దాటితే రూ. 5 ఫ్లాట్ రేట్ మాత్రమే వర్తిస్తుంది. ఈ రుసుమును కేవలం వ్యాపారులే భరించాలని, దానిని ప్లాట్‌ఫామ్ ఫీజు రూపంలో గానీ లేదా మరే రకంగా గానీ వినియోగదారులపై మోపకూడదని ఎన్‌పీసీఐ స్పష్టం చేసింది. అంతేకాకుండా, రోజువారీగా చేసే చిన్న యూపీఐ పేమెంట్లు అయిన టీ షాప్, కిరాణా, రెస్టారెంట్, చిన్న షాపులు మొదలైనవి ఈ కొత్త ఎండీఆర్ పరిధిలోకి రావు. నెలకు రూ. లక్ష వరకు వ్యాపారం చేసే చిన్న వీధి వ్యాపారులను ఈ ఛార్జీల నుంచి పూర్తిగా మినహాయించారు. ఈ ఏడాది ఒక్క ఆగస్టు నెలలోనే యూపీఐ ద్వారా రూ. 29.9 లక్షల కోట్ల విలువైన 2,451 కోట్ల లావాదేవీలు జరిగాయి. దీనివల్ల సామాన్య ప్రజలతో పాటు చిన్న వ్యాపారులపైనా ఎలాంటి ప్రభావం ఉండదని, మిగతా 5 శాతం పెద్ద లావాదేవీల ద్వారా వచ్చే ఆదాయం డిజిటల్ రంగానికి మరింత ఊతమిస్తుందని ఆర్థిక శాఖ వెల్లడించింది.

వార్షిక మొత్తం విక్రయాల్లో 1 బిలియన్ డాలర్‌ను అధిగమించిన అమెజాన్ నౌ



తన అల్ట్రా-ఫాస్ట్ డెలివరీ సేవ అమెజాన్ నౌ గత మూడు నెలల్లో భారత్‌లో వార్షిక మొత్తం విక్రయాల్లో 1 బిలియన్ డాలర్‌ను అధిగమించిందని అమెజాన్ ఈరోజు ప్రకటించింది. ప్రారంభమైనప్పటి నుండి ప్రతి క్వార్టర్‌లో అమెజాన్ నౌ ఆర్డర్లు రెట్టింపు అయ్యాయి, ఇది అమెజాన్ ఇండియా చరిత్రలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఇ-కామర్స్ వ్యాపారంగా మారింది.

పండుగ సీజన్‌కు ముందు కంపెనీ 10 వారాల కంటే తక్కువ సమయంలో అమెజాన్ నౌ ను 4 రెట్లు ఎక్కువ నగరాలకు విస్తరించి, నిమిషాల్లో డెలివరీని భారత్‌లోని 60కి పైగా నగరాలు ఉ పట్టణాలకు తీసుకెళ్లింది. మెట్రో నగరాలు కాకుండా, ఈ సేవ పదుబిద్రి, తిరుపతి, గుంటూరు, గురుదాస్‌పూర్, జలంధర్, వెల్లూరు, ధార్వాడ్, వరంగల్ ఉ బెర్హంపూర్ వంటి పట్టణాల్లోని కస్టమర్లకు కూడా అందుబాటులో ఉంది. ఈ ఆర్డర్లు 750కి పైగా మైక్రో-ఫుల్‌ఫిల్‌మెంట్ మరియు అర్బన్ ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాల నెట్‌వర్క్ ద్వారా నిమిషాల్లో డెలివర్ చేయబడతాయి. సమీర్ కుమార్, కంట్రీ మేనేజర్, అమెజాన్ ఇండియా,"చాలా తక్కువ కాలంలో, అమెజాన్ నౌ భారత్‌లో వార్షిక మొత్తం విక్రయాల్లో 1 బిలియన్ డాలర్‌ను అధిగమించింది, ఇది అమెజాన్ ఇండియా చరిత్రలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఇ-కామర్స్ బిజినెస్ యూనిట్‌గా మారింది. ప్రతి క్వార్టర్‌లో ఆర్డర్లు రెట్టింపు అవుతుండటంతో, కస్టమర్ల ఈ స్పందనకు మేము వినమ్రులమవుతున్నాము. దీపావళి నాటికి 100 నగరాలకు విస్తరించే మార్గంలో మేము ఉన్నాం, నిమిషాల్లో డెలివరీని ఉత్తరాన గురుదాస్‌పూర్ ఉ హోషియార్‌పూర్ నుండి దక్షిణాన వెంబాయం ఉ అలంకోడ్ వరకు తీసుకువెళుతున్నాం. ఈ పండుగ సీజన్‌లో దేశవ్యాప్తంగా కస్టమర్లు అత్యంత వేగంతో అతి విస్తృత ఎంపిక డెలివరీని ఆశించవచ్చు." 2026 జూన్‌లో, దేశవ్యాప్తంగా 300కి పైగా నగరాల్లోని కస్టమర్లకు అమెజాన్ నౌ ను విస్తరించడం ద్వారా భారత్‌లో అతిపెద్ద 'డెలివరీ-ఇన్-మినిట్స్' నెట్‌వర్క్‌ను నిర్మించే ప్రణాళికలను అమెజాన్ ప్రకటించింది. దేశవ్యాప్తంగా కస్టమర్లకు విక్రేతల ఉత్పత్తుల అతిపెద్ద ఎంపికను ? వారికి అవసరమైనప్పుడు ? అందించడానికి కంపెనీ తన ప్రత్యేక ఫుల్‌ఫిల్‌మెంట్ మౌలిక సదుపాయాలను నిరంతరం విస్తరిస్తోంది: వేలాది ఉత్పత్తులు నిమిషాల్లో లేదా కొన్ని గంటల్లో డెలివర్ అవుతాయి, ఒక మిలియన్‌కు పైగా విస్తృత ఎంపిక అదే రోజు, నాలుగు మిలియన్లకు పైగా మరుసటి రోజు మరియు మిలియన్ల కొద్దీ అపరిమిత, ఉచిత ఖతీతిఎవ డెలివరీతో చేరుకుంటాయి.

భారత్‌కు తగ్గిన బంగారం దిగుమతులు.. 2.3 బిలియన్ డాలర్లకు పడిపోయిన వైనం



భారతదేశ విదేశీ వాణిజ్య రంగంలో పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయి. దేశ వస్తువుల ఎగుమతులు అద్భుతమైన వృద్ధిని నమోదు చేయగా, వాణిజ్య లోటు కొంత తగ్గుముఖం పట్టినట్లుగా కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ (జనితినీని ఓతినితిబబితీఎ నీట అనీఎఎవతీఇవ) తెలిపింది. అయితే, ఈ నెలలో వాణిజ్య లోటు స్వల్పంగా తగ్గి 26.86 బిలియన్ డాలర్లకు చేరింది. క్రితం ఏడాది ఇదే నెలలో 27.20 బిలియన్ డాలర్లుగా ఉండేది. ఇక నెలలో నమోదైన 31.98 బిలియన్ డాలర్లతో పోలిస్తే ఆగస్టులో లోటు గణనీయంగా తగ్గడం విశేషం. ఆగస్టు నెలలో దేశీయ ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన 26.1 శాతం బలమైన వృద్ధితో 43.81 బిలియన్ డాలర్లకు ఎగబాకాయి. ఇంజనీరింగ్ వస్తువులు, పెట్రోలియం ఉత్పత్తులు, రసాయనాలు, వస్త్రాలు ఎగుమతుల వృద్ధికి తొడ్పడ్డాయి. ఈ క్రమంలోనే దేశ దిగుమతులు 14.1 శాతం పెరిగ 70.76 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా పసిడి దిగుమతులు గణనీయంగా క్షీణించాయి. 2026 ఆగస్టులో కేవలం 2.3 బిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని మాత్రమే దిగుమతి చేసుకున్నారు. క్రితం ఏడాది ఇదే నెలలో బంగారం దిగుమతులు 5.4 బిలియన్లుగా ఉండగా, దానితో పోలిస్తే ఈ ఏడాది ఏకంగా 57.7 శాతం మేర భారీ తగ్గుదల నమోదైంది. మొత్తం మీద, ఎగుమతులు పుంజుకోవడం, బంగారం కొనుగోళ్లు తగ్గడం వంటి పరిణామాలు వాణిజ్య లోటు అదుపులోకి రావడం శుభపరిణామని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు.

ప్రతి వారం ఒక సౌత్ సినిమా



ఈ ఏడాది పెద్ద సంఖ్యలో సినిమాల జాబితాతో ఆకట్టుకునేందుకు సిద్ధమైన నెట్‌ఫ్లిక్స్, ద్వితీయార్ధంలో ప్రతి వారం తమిళ, తెలుగు, మలయాళ భాషల నుండి ఒక కొత్త సినిమాను విడుదల చేయనుంది. 2026, ప్రథమార్ధంలో 'మేడ్ ఇన్ కొరియా' వంటి చిత్రాలు 54 దేశాల్లో ట్రెండ్ అయి రికార్డు విజయం సాధించిన వేగంతోనే, రాబోయే రోజుల్లో రామ్‌చరణ్ 'పెద్ది', విజయ్ దేవరకొండ 'రణబాలి', నాని 'ప్యారడైజ్', ధనుష్ 'ఓం' వంటి భారీ చిత్రాలతో పాటు 'సూపర్ సుబ్బు' (తెలుగు), 'ది గేమ్' (తమిళం) వంటి ఒరిజినల్ సిరీస్‌లను ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది.

మైత్రి మూవీ మేకర్స్, ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ వంటి ప్రముఖ నిర్మాణ సంస్థల భాగస్వామ్యంతో బ్లాక్‌బస్టర్లతో పాటు కథాబలమున్న చిత్రాలకు వేదికగా నిలుస్తున్న నెట్‌ఫ్లిక్స్, దక్షిణాది ప్రామాణిక కథలను ప్రపంచవ్యాప్తంగా దాదాపు 59 దేశాల టాప్-10 జాబితాలోకి చేర్చి సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది.

డాక్టర్లు నాలుకను ఎందుకు పరీక్షిస్తారో తెలుసా?



మనం డాక్టర్ దగ్గరకు వెళ్ళినప్పుడు, వారు ముందుగా చేసే పని 'నాలుక చూపించమని' అడగడం. ఇది ఏదో సాధారణ పరీక్ష అని మనం అనుకుంటాం, కానీ మన నాలుక మన శరీర ఆరోగ్యానికి ఒక అద్దం వంటిది. మనకు తెలియకుండానే లోపల పెరుగుతున్న ఇన్ఫెక్షన్లు, పోషకాహార లోపాలు, చివరికి క్యాన్సర్ వంటి వ్యాధులను కూడా నాలుక రంగు మరియు ఆకృతిని బట్టి గుర్తించవచ్చు. ఆమె రోజూ ఉదయం లేవగానే అద్దంలో తన ముఖాన్ని చూసుకుంటుంది కానీ, తన నాలుకలో వస్తున్న మార్పులను గమనించలేదు. అతనికి నాలుకపై ఒక చిన్న పుండు పడింది, అది వారం గడిచినా తగ్గడం లేదు. మనం సాధారణంగా నాలుకను కేవలం రుచి చూడటానికే వాడుతాం, కానీ అది మన శరీరంలోని అనారోగ్యాలను ముందే హెచ్చరించే ఒక 'అలారం' అని మీకు తెలుసా? రంగు మారినా, పగుళ్లు వచ్చినా లేదా వింతైన పూత కనిపిస్తున్నా.. అది మీ శరీరం పంపుతున్న అత్యవసర సంకేతం కావచ్చు. ఉదయం లేవగానే నాలుకపై పల్చని తెల్లటి పొర ఉండటం సహజం. కానీ, ఆ పూత మందంగా ఉండి, బ్రష్ చేసినా పోకపోతే అది 'ఓరల్ థ్రష్' (ఫంగల్ ఇన్ఫెక్షన్) కావచ్చు. ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారిలో లేదా రోగనిరోధక శక్తి తగ్గిన వారిలో కాండిడా అనే ఈస్ట్ పెరగడం వల్ల ఇలా జరుగుతుంది. మీ నాలుక అసాధారణంగా ఎర్రగా, ఉబ్బినట్లు కనిపిస్తే దానిని 'స్ట్రాబెర్రీ టంగ్' అంటారు. ఇది శరీరంలో విటమిన్ బి12 లేదా ఫోలిక్ యాసిడ్ లోపాన్ని సూచిస్తుంది.

అలసట, చేతులు తిమ్మిర్లు రావడం వంటి లక్షణాలు కూడా దీనికి తోడైతే వెంటనే రక్త పరీక్ష చేయించుకోవడం మంచిది.సాధారణంగా నోటి పూత వారం రోజుల్లో తగ్గిపోతుంది. కానీ, నాలుకపై వచ్చిన పుండు రెండు వారాలు దాటినా తగ్గకుండా, నొప్పిగా ఉంటే అది ఓరల్ క్యాన్సర్ సంకేతం కావచ్చు. ముఖ్యంగా ధూమపానం, మద్యం సేవించే వారు ఇటువంటి మార్పుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలి.నాలుక తన సహజ సిద్ధమైన గులాబీ రంగును కోల్పోయి పాలిపోయినట్లు కనిపిస్తే, అది శరీరంలో రక్తం తక్కువగా ఉందని (అనీమియా) చెప్పడానికి ఒక నిదర్శనం. ఐరన్ లోపం వల్ల ఎర్ర రక్త కణాలు తగ్గడం వల్ల ఇలా జరుగుతుంది. నాలుకపై లోతైన గీతలు లేదా పగుళ్లు ఉండటం సాధారణంగా ప్రమాదకరం కానప్పటికీ, అక్కడ ఆహార పదార్థాలు చేరి ఇన్ఫెక్షన్లకు దారితీయవచ్చు. అలాగే, పసుపు రంగు పూత ఉంటే అది జీర్ణక్రియ సమస్యలను లేదా నోటి పరిశుభ్రత లోపాన్ని సూచిస్తుంది.ఆధునిక వైద్యంలో ఎన్ని స్కానింగ్లు వచ్చినా, శారీరక పరీక్షలో నాలుకకు ఉండే ప్రాధాన్యత తగ్గలేదు.

మార్కెట్లోకి కల్తీ పుచ్చకాయలు...!

ప్రస్తుతం కల్తీ సమస్య ఆహార పదార్థాలన్నింటినీ ప్రభావితం చేస్తోంది. కొందరు వ్యాపారులు పుచ్చకాయలను త్వరగా పండేలా చేయడానికి, లోపలి భాగం ఎర్రగా కనిపించేలా చేయడానికి ఇంజెక్షన్లు ఉపయోగిస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా కల్తీ చేసిన పుచ్చకాయలను తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని సూచిస్తున్నారు. ఈ ఏడాది ఎండలు తీవ్రంగా ఉండేట్లే ఉన్నాయి. ఇంకా ఏప్రిల్ నెల రాకముందే పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ వేడి నుంచి ఉపశమనం పొందేందుకు చాలా మంది మజ్జిగ, కొబ్బరి నీళ్లు, చెరుకు రసం వంటి చల్లని పానీయాలతో పాటు శరీరానికి చలువ చేసే పండ్లను ఎక్కువగా తీసుకుంటున్నారు.

వేడి నుంచి ఉపశమనం కలిగించే అలాంటి పండ్లలో పుచ్చకాయ మొదటి స్థానంలో ఉంటుంది. ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉండటంతో పాటు పీచు, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ ఎ, విటమిన్ అ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఈ పండును ఎంతో ఇష్టంగా తింటారు. అయితే ప్రస్తుతం కల్తీ సమస్య ఆహార పదార్థాలన్నింటినీ ప్రభావితం చేస్తోంది. కొందరు వ్యాపారులు పుచ్చకాయలను త్వరగా పండేలా చేయడానికి, లోపలి భాగం ఎర్రగా కనిపించేలా చేయడానికి ఇంజెక్షన్లు ఉపయోగిస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



బాదం పప్పుల గురించి నిజాలు....



బాదం పప్పులు అనగానే మనకు గుర్తొచ్చేది సూపర్ ఫుడ్. జ్ఞాపకశక్తి పెరగాలన్నా, చర్మం మెరవాలన్నా బాదం తినాలని పెద్దలు చెబుతుంటారు. కానీ అతి సర్వత్ర వర్జయేత్ అన్నట్లు.. ఆరోగ్యానికి మంచివి కదా అని వీటిని అపరిమితంగా తీసుకుంటే మాత్రం శరీరానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మీ శరీరంలో కొన్ని అసాధారణ మార్పులు కనిపిస్తే బాదం మీకు సరిపడటం లేదని గుర్తించాలి. జీర్ణ సమస్యలు: బాదంలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు మేలు చేసినప్పటికీ అధికంగా తీసుకోవడం వల్ల రివర్స్ అవుతుంది. రోజుకు పరిమితికి మించి బాదం తింటే గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం లేదా విరేచనాలు వంటి సమస్యలు తలెత్తుతాయి. అందుకే వీటిని మితంగా తీసుకోవడం శ్రేయస్కరం. కిడ్నీలో రాళ్ల ప్రమాదం: బాదంపప్పులో ఆక్సలేట్ అనే సమ్మేళనం అధికంగా ఉంటుంది. శరీరంలో ఆక్సలేట్ పరిమాణం పెరిగితే, అది మూత్రపిండాల్లో పేరుకుపోయి రాళ్లుగా మారే ప్రమాదం ఉంది. ఇప్పటికే కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్నవారు బాదానికి దూరంగా ఉండటం లేదా వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం.బరువు పెరిగే అవకాశం: బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, కేలరీలు ఎక్కువగా ఉంటాయి. వీటిని స్నాక్స్‌లాగా కుప్పలు కుప్పలుగా తింటే శరీరంలో కేలరీల శాతం పెరిగి, బరువు తగ్గడానికి బదులు పెరిగే అవకాశం ఉంటుంది. బరువును అదుపులో ఉంచుకోవాలనుకునే వారు రోజుకు 5-10 పప్పులకు మించి తినకూడదు. అలెర్జీల పట్ల అప్రమత్తత: కొంతమందికి నట్స్ అంటే అలెర్జీ ఉంటుంది.

అందరికి మేలు చేసే అవకాడో వారికి చాలా డేంజర్..



మనలో చాలా మంది అవకాడోను ఎక్కువగా తింటారు. వీటిని అధికంగా తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు వెల్లడించారు. జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడేవారు అస్సలు తినకూడదు. మగవారిలో ఎంతో మంది అవకాడోను ఎక్కువగా తింటారు. వీటిని తినడం వలన కొందరికి ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చేసిన పరిశోధనల్లో తేలింది. జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడేవారు అవకాడోను తినకపోవడమే మంచిది.

తింటే కడుపు నొప్పి వచ్చే అవకాశం ఉంది. మైగ్రేన్ తలనొప్పి ఉన్నవారు అవకాడోను దూరం పెట్టాలి. ఎందుకంటే వీటిలో ఉండే 'టైరమైన్' తల నొప్పిని పెంచుతుంది. ఈ అవకాడోను తింటే బరువు ఈజీగా పెరుగుతారు. వారు మాత్రం అస్సలు తినొద్దు. సన్నగా ఉండే వాళ్ళు ఉంటే లావు అవుతారని నిపుణులు చెబుతున్నారు.

అవకాడో తిన్న తర్వాత దురదలు వస్తాయి ఇలాంటి వారు అస్సలు తినకండి. ఇంకా నోటి పుండ్లు కూడా వస్తాయి. మగవారిలో ఎంతో మంది అవకాడోను ఎక్కువగా తింటారు. వీటిని తినడం వలన కొందరికి ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చేసిన పరిశోధనల్లో తేలింది. జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడేవారు అవకాడోను తినకపోవడమే మంచిది. తింటే కడుపు నొప్పి వచ్చే అవకాశం ఉంది. మైగ్రేన్ తలనొప్పి ఉన్నవారు అవకాడోను దూరం పెట్టాలి. ఎందుకంటే వీటిలో ఉండే 'టైరమైన్' తల నొప్పిని పెంచుతుంది.

ఇది కచ్చితంగా మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తుంది



కొత్తదనంతో కూడినకథలను ఎంచుకోవడంతో పాటు, ఎప్పుడూ ఒక విభిన్నమైన కాన్సెప్ట్‌లను తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేస్తూ యువ ప్రతిభను ప్రోత్సహిస్తున్నారు హీరో కిరణ్ అబ్బవరం. ఇప్పటికే కేఏ ప్రొడక్షన్స్ బ్యానర్‌ను స్థాపించి 'తిమ్మరాజుపల్లి టీవీ' వంటి చిత్రాన్ని విజయవంతంగా నిర్మించిన ఆయన.. ఇప్పుడు మరో అడుగు ముందుకెళ్లారు. పౌర్ణమి ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌తో కలిసి 'హత:' అనే సరికొత్త సంచలన చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రానికి కిరణ్ అబ్బవరం సమర్పకుడిగా వ్యవహరిస్తుండగా, అనూష్ గోరక్ దర్శకుడిగా వహిస్తున్నారు. శివశంకర నాయుడుతో కలిసి కిరణ్ అబ్బవరం ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో బిగ్‌బాస్ బ్యూటీ తనూజ పుట్టస్వామి, కుషూ మద్దాల, రెహమాన్, నమ్రిత ఎంవీ, కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాకు సంబంధించి తాజాగా, కిరణ్ అబ్బవరం ఓ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాకు సంబంధించిన టీజర్‌ను సెప్టెంబర్ 18న విడుదల చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ''ఇది కచ్చితంగా మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తుంది'' అనే ఆసక్తికరమైన క్యాప్షన్‌ను ఈ అప్‌డేట్‌కు ఆయన జత చేశారు. ఇక ఈ ప్రకటనతో పాటు విడుదల చేసిన పోస్టర్ సినిమాపై అంచనాలను విపరీతంగా పెంచేస్తోంది. ఆ పోస్టర్‌లో రక్తంతో తడిసిన చెట్టు వేర్లపై తనూజ ఎంతో ఆందోళనగా కూర్చుని ఉండగా.. వెనుక వైపు నుంచి కుషూ మద్దాల, రెహమాన్, నమ్రిత ఎంతో అనుమానాస్పదంగా చూస్తున్నట్లు కనిపించారు. ఈ డిఫరెంట్ పోస్టర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతూ, సినిమా ఎలాంటి జోనర్‌లో ఉండబోతుందనే దానిపై చర్చకు దారితీసింది.

సంక్రాంతికి 'ఫ్యామిలీ ప్యాక్'



హీరో శ్రీ విష్ణు తాజాగా మరో ఆసక్తికరమైన ఎంటర్‌టైనర్‌తో వస్తున్నారు. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఈ చిత్రం తెరకెక్కుతోంది. నవీన్ యెర్నేని, వై. రవి శంకర్ నిర్మిస్తుండగా, అనిల్ యెర్నేని సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 'సామజవరగమన' తర్వాత శ్రీ విష్ణు, రామ్ అబ్బరాజు కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. ఈ సినిమాలో శ్రీ విష్ణు సరసన సాక్షి మధోల్కర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా మేకర్స్ ఈ చిత్ర టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్, మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'ఫ్యామిలీ ప్యాక్' అనే హ్యూమరస్ టైటిల్‌తోనే సినిమా ఎలాంటి ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందించబోతుందో ప్రజెంట్ చేశారు. 'శ్రీ విష్ణుతో నరేష్ వీకే కాంబినేషన్ మరోసారి హిలేరియస్ మూమెంట్స్‌ను ఈ సినిమా అందించనుంది. వీరిద్దరి కామిక్ కెమిస్ట్రీ 'ఫ్యామిలీ ప్యాక్'కు ప్రధాన ఆకర్షణల్లో ఒకటిగా నిలవనుంది. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ సినిమా విడుదల కానుంది' అని మేకర్స్ తెలిపారు.

'లీసా'లోకి మెలోడీ బ్రహ్మ ఎంట్రీ.. సినిమాపై మరింత హైప్!



ఇండియన్ సినిమాలో ఇప్పటివరకు ఎవరూ విట్నెస్ చేయని విధంగా, సరికొత్త రెండు విభిన్న జోనర్ల కలయికతో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న వినూత్న చిత్రం 'లీసా'. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఇప్పటికే సినీ ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తున్న ఈ ప్రాజెక్ట్‌కు ఇప్పుడు మరో భారీ బలం తోడైంది. టాలెంటెడ్ నటి అనన్య నాగళ్ల కథానాయికగా నటిస్తున్నఈ చిత్ర స్క్రిప్ట్, కాన్సెప్ట్ విన్న వెంటనే 'మెలోడీ బ్రహ్మ' మణిశర్మ పూర్తి ఇంప్రెస్ అయ్యా.. కథలోని సరికొత్త వినూత్నతను మెచ్చి, స్వయంగా పాటలను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకుంటూ ఈ చిత్రానికి సంగీత దర్శకుడిగా వ్యవహరించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు అఫీషియల్ అప్డేట్ ఇచ్చారు టీమ్.

మణిశర్మ అద్భుతమైన స్వరాలు, నేపథ్య సంగీతం 'లీసా' చిత్రాన్ని మరో ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం ఖాయంగా భావిస్తున్నారు మేకర్స్. కాగా.. ఈ వినూత్న చిత్రానికి జవహర్ పవార్ దర్శకత్వం వహిస్తుండగా, ఓం సాయిరామ్ ఆర్ట్స్ బ్యానర్‌పై వెంకట్ దుగ్గిరెడ్డి అండ్ ఐరాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఐల రామకృష్ణ ఇద్దరూ కలిసి అత్యున్నత నిర్మాణ విలువలతో సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

కలగనేంత అందమైన నిజంలా మారింది



కోలీవుడ్ మోస్ట్ పాపులర్ క్యూట్ కపుల్స్ అయిన సూర్య, జ్యోతిక మరోసారి పెళ్లి చేసుకుని అందరినీ ఆశ్చర్యపరిచారు. 2006లో ప్రేమ వివాహం చేసుకున్న ఈ అన్యోన్య దంపతులు, తమ పెళ్లై విజయవంతంగా 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మరోసారి వివాహం చేసుకున్నారు. తమ పిల్లల సమక్షంలో క్రిస్టియన్ సంప్రదాయ పద్ధతిలో రింగ్స్ మార్చుకుంటూ ఒకరికొకరు తమ ప్రేమను మరోసారి చాటుకున్నారు. ఈ ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ జ్యోతిక ఒక ఎమోషనల్ నోట్ రాసుకొచ్చారు. అది తమ 20 ఏళ్ల ప్రేమ ప్రయాణానికి మరో ప్రతిజ్ఞ అని ఆమె తెలిపారు. ఇన్ని సంవత్సరాల ప్రయాణంలో ఎన్నో మధుర జ్ఞాపకాలు, చిన్న చిన్న మనస్పర్థలు ఉన్నాయని, ఒకరినొకరు అర్థం చేసుకోవడం, సర్దుకుపోవడం, త్యాగాలు చేయడం మరీ ముఖ్యంగా ఎలాంటి అంచనాలు లేకుండా ఒకరినొకరు ప్రేమించుకోవడం జరిగిందని చెప్పారు. ఇది పరిపూర్ణమైన పెళ్లిని సెలబ్రేట్ చేసుకోవడం కాదని, ఒకరి కోసం మరొకరు మారుతూ, ఎదుగుతూ వచ్చిన మనం అనే బంధానికి ఇదొక గొప్ప వేడుక అని పేర్కొన్నారు. ఒకప్పుడు కలలా అనిపించిన జీవితం ఇప్పుడు తన జీవితాంతం కలగనేంత అందమైన నిజంలా మారిందని ఆమె ఎమోషనల్ అయ్యారు. ఇకపై తాను మరింత ఆనందంగా ఉండటానికి ప్రయత్నిస్తానని, జీవితంలో ఇబ్బందులు ఎదురైతే అందులోని పాజిటివిటీనే చూడాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ప్రతిరోజూ జీవితాన్ని ఒక వేడుకలా సెలబ్రేట్ చేసుకుంటానని, ఇకపై ఎలాంటి ఫిర్యాదులు చేయనని, ఆరోగ్యాన్ని చక్కగా కాపాడుకుంటూ మంచి తల్లిగా ఉండేందుకు మరింతగా కృషి చేస్తానని తెలిపారు. అలాగే, తాను ఎప్పటికీ తన భర్తతో సరదాగా గొడవ పడతానని, మళ్ళీ తానే వెళ్లి మాట్లాడతానని చెప్పారు. ప్రతి చిన్న గొడవ తర్వాత తమ బంధం మరింత దగ్గరవుతుందని తాను బలంగా నమ్ముతానని తెలిపారు. ఈ ఇరవై ఏళ్ల ప్రయాణంలో అన్నిటికంటే విలువైనది తమ స్నేహమేనని ఆమె అన్నారు. మనసులోని మాటలు పూర్తిగా పంచుకోగలిగే నమ్మకస్తుడిగా, ప్రతి విషయంలోనూ తోడుగా ఉండే బెస్ట్ ఫ్రెండ్‌గా భర్త ఉండటం చాలా అరుదు అని, అలాంటి అద్భుతమైన వ్యక్తి తనకు భర్తగా, పిల్లలకు తండ్రిగా దొరకడం తాను చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. ఇది ముగింపు కాదని, మరో ఇరవై ఏళ్లకు ఇది కేవలం అద్భుతమైన ఆరంభం మాత్రమేనని పేర్కొన్నారు.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com